THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 100127 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 270 ** హైద్రాబాద్, శనివారం, 16-10-1965 ** 4 పేజీలు: 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

కాశ్మీర్ పాత సచివాలయంలో అగ్నిప్రమాదం

అనేక కీలక కార్యాలయాలు భస్మీపటలం

శ్రీనగర్, అక్టో 15

గతరాత్రి కాశ్మీర్ పాత సచివాలయ భవనంలో అగ్నిప్రమాదం సంభవించి కాశ్మీర్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయము పూర్తిగా దగ్ధమైంది. మరికొన్ని కార్యాలయాలు కూడా కొంత అగ్నికాహుతి అయ్యాయి. బహుశా ఇది విధ్వంసకచర్య అయి ఉండుటనుకుంటున్నారు. పన్నులు, జనాభా లెక్కలు, నమూనా సర్వే, ప్రచురణవిభాగాలు ఈ అగ్నిప్రమాదంలో భస్మమయ్యాయి.

పాక్ వైఖరి మారకపోతే మరో పెద్ద పోరాటం సంభవమే

సైనిక కేంద్రంగా మారుబడ్డ టిబెట్ రాజధాని

గయా, అక్టోబరు 15

ఒకప్పుడు మతధార్మిక కార్యకలాపాలకు కేంద్రమయిన టిబెటు రాజధాని లాసా ఇప్పుడు ఏమాత్రం బౌద్ధులకు పవిత్రస్థానం కాదని, లాసాకు కొన్నిమైళ్ళ దూరంలో మాత్రమే లామీలు కనపడవచ్చునని, లాసాను మిలిటరీ కంటోన్మెంటుగా మార్చివేసి అక్కడ సివిలియన్ ప్రజలకంటే సైనికుల సంఖ్య మించిపోయిందని టిబెటు నుండి వచ్చిన ఒక ప్రముఖుడు వెల్లడించాడు.

ఇటీవల లాసానుండి తప్పించుకొని వచ్చిన ఈ ప్రముఖుడి పేరు ధార్జోగల్ మల్ పెంప్ ఛే, అతనివయస్సు 86 సంవత్సరాలు, భారతదేశములోవున్న దలైలామాను దర్శించి మాట్లాడాలని ఆయన వచ్చాడు. ఈ టిబెటన్‌ను ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో పై అంశాలు వెల్లడయినాయి.

పెంప్ ఛేను చైనా వాళ్ళు కాల్చివేయడానికి ప్రయత్నించారని, అతన్ని గాయపర్చి నాలుగేళ్ళ పాటు జైల్లో నిర్బంధించారని అతనితెప్పాడు, అతని కుటుంబములోని యిద్దరు పిల్లలతో పాటు మొత్తం అయిదుమందిని 1961 లో ఖంపా తిరుగుబాటు జరిగినపుడు చైనీయులు చంపివేశారు.

లాసాలోని టిబెట్‌లోని ముఖ్యపట్టణాలలోని బౌద్ధవిహారాలను మందిరాలనుకూల్చివేశారు. ప్రసిద్ధపొటాలా భవనములో చైనీస్ విదేశాంగ కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు, బుద్ధవిగ్రహాలను ధ్వంసం చేసి పవిత్ర శాసనాలను, పుస్తకాలను బహిరంగంగా చైనీయులు కాల్చివేశారని పెంపుఛే వివరించాడు.

అమాయకులయిన టిబెటన్ లామీలను చైనీయులు చంపేశారని భయపెట్టి వారు చేసుకొనే సంప్రదాయసిద్ధమయిన దుస్తులను కూడా వేసుకొనకుండా మామూలు చైనీస్ దుస్తులు ధరించేట్టు మార్చివేశారని పెంపుఛే చెప్పాడు.

కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం

మూసివేతకు ప్రయత్నం జరుగుతున్నట్టు అభిజ్ఞవర్గాల భావన

కొత్తఢిల్లీ, అక్టోబర్ 15

కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో పని చేస్తున్న భారతీయులను ఉద్యోగం నుండి తొలగించారు. అద్దెకు తీసికొన్న కొన్ని భవనాలను కూడా వదలివేశారు.

దీనినిబట్టి, కలకత్తా కార్యాలయాన్ని పాకిస్తాన్ మూసివేస్తుందనీ, దీనికి ప్రత్యామ్నాయంగా ఢాకాలోని మన హైకమిషనర్ కార్యాలయాన్ని కూడా మూసివేయమంటుందనీ అభిజ్ఞులు అనుకుంటున్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఏమిజరుగుతున్నదో ప్రత్యక్షంగా తెలుసుకొనే అవకాశం భారతదేశానికి లేకుండాచేయాలన్న తలంపులోనే పాకిస్తాన్ ఇందుకు పూనుకొనబోతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

పాకిస్తాన్ నుండి ముగ్గురు భారతీయ పత్రికా విలేఖరుల రాక

న్యూఢిల్లీ, అక్టో 15

పాకిస్తాన్ నుండి వెంటబడిన ముగ్గురు భారత పత్రికా విలేఖరులు కరాచి నుండి నేటి ఉదయం పాలం విమానాశ్రయంలో దిగారు వీరు పి. వి. మానిక్కేశ్వర్ పి. టి. ఐ. నారాయణ స్వామి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వి. వి. ఆర్. శర్మ టైమ్స్‌ఆఫ్ ఇండియా ఇదేవిధంగా ముగ్గురు పాకిస్తానీ విలేఖరులు అనిపుజలానీ "జంగ్"మహబూబ్ ఉల్ ఆలామ్ "డాన్" ఖలీల్ పటౌడ్వీ ఆసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ కరాచీకి వెంటబడినారు.

లాహోరు రంగ సందర్శన

దౌత్యకార్యాలయాల సైనిక ప్రతినిధులచే

కొత్తఢిల్లీ, అక్టోబరు 15

యుగోస్లావియా, నేపాల్, జపాన్, పశ్చిమ జర్మనీ, బ్రిటన్, ఇరాక్, ఇండోనేషియాదేశాల దౌత్యకార్యాలయాల సైనిక ప్రతినిధులు లాహోరు యుద్ధ రంగాన్ని ఈ నెల 12, 13తేదీలలో చూడవచ్చారు.

సియాల్‌కోట్ రంగంలో, సియాల్‌కోట్, వజీరాబాద్ రైల్వేలైను మీదనున్న అల్లార్ రైల్వే స్టేషనును వీరు చూచారు. కాల్పుల విరమణ జరుగబోతున్న తరుణంలో ఈస్టేషనును స్వాధీనం చేసికొనుటకు పాకిస్తాన్ సైనికులు ఎలా ప్రయత్నించింది ఆ రంగపు సేనాని దౌత్యసైనిక ప్రతినిధులకు వివరించారు.

భారత దేశములో తొలి ఫిల్టరు పేపరు కర్మాగార నిర్మాణం

బెంగాలు ప్రభుత్వం నిశ్చయించినట్లు అధికార ప్రతినిధి వివరణ

కలకత్తా, అక్టో 15

పశ్చిమ బెంగాలు ప్రభుత్వం, ప్రైవేటు పారిశ్రామికుల సహకారముతో ఫిల్టరు పేపరు తయారు చేసే కర్మాగారాన్ని నిర్మించ నిశ్చయించింది.

భారత దేశంలో ఇటువంటి కర్మాగార నిర్మాణం ఇదే ప్రథమం. తొలిరోజుల్లో ఇది పాలకు 67,000 జిల్లా గ్రామముల ఫిల్టరు పేపరును ఉత్పత్తి చేయగలదని అధికార ప్రతినిధి వివరించారు.

భారత దేశం గత సంవత్సరము 9-50 లక్షల రూపాయల విలువ చేసే 1.14 లక్షల జిల్లా గ్రాముల ఫిల్టరు పేపరును, ముఖ్యంగా పశ్చిమ జర్మనీ నుండి దిగుమతి చేసుకొన్నది.

రష్యా సహకారానికి ముఖ్యమంత్రి హర్షం

సింథటిక్ డ్రగ్స్ పైలట్ ప్రాజెక్టుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబరు 15

రష్యా సాంకేతిక సహకారంతో 20 లక్షల వ్యయంతో ఏర్పాటైన సింథటిక్ డ్రగ్స్ పైలట్ ప్రాజెక్టుకు ఈసాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈఫ్యాక్టరీలో తయారయ్యే మందులు లక్షలాది ప్రజల జీవనదాతలవుతాయనేది ఎంతో గర్వదాయకమైన అంశమని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. అవసరమైతే ఇతోధికంగా ఈ ప్రాజెక్టును విస్తరించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

ఇంతటి పెద్దప్రాజెక్టుకు, ప్రయోజనకరమైన ప్రాజెక్టుకు రష్యా సాయం చేసినందుకు భారతీయుల ధన్యవాదాలు వ్యక్తంచేశారు భారత దేశార్థికాభ్యున్నతికి రష్యా ఇస్తున్న చేయూత ఎంతో గొప్పదని ముఖ్యమంత్రి అభివర్ణించారు. మున్ముందు రష్యా మరింతగా తోడ్పడి భారతీయుల జీవనస్థాయి హెచ్చింపునకు మూలం కాగలదనికూడా ఆయన ఆశించారు. ఆర్థికరంగంలోనేకాక రాజకీయ సమస్యలపట్ల కూడా రష్యా సహాయంగా నిలువడ హర్షించదగిన విషయమని శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

ప్రాజెక్టు ప్రారంభోత్సవ సమావేశానికి రాష్ట్రార్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ రంగంలో నిర్వహించే పరిశ్రమల సమర్థవంతమైన కార్యనిర్వహణకు నిదర్శనాలుగా ఉన్నాయనీ పింపిరి కర్మాగారం వంటివి వైద్యరంగంలో నే విప్లవాన్ని తెచ్చాయనీ అన్నారు. రష్యాతో స్నేహపట్ల ప్రతి భారతీయుడు హర్షం వెల్లడిస్తున్నాడనీ ఇరువురు శత్రువులు మనల్ని ఎదుర్కొన్నప్పుడు రష్యా ఒక్కటే మనల్ని ఆదుకొన్నదనీ డా॥ చెన్నారెడ్డి అన్నారు.

సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. ఆర్. జహల్ స్వాగతోపన్యాసం మిస్తూ ఇక్కడ స్థాపించబడిన ప్రాజెక్టు చాలా నవీన యంత్రాలతో కూడినదన్నారు. భారీయెత్తున మందుల తయారీకి అవసరమయ్యే పరిశోధనల నిమిత్తం సింథటిక్ ఫ్యాక్టరీ చాలా అవసరమన్నారు.

జాతీయ రక్షణనిధికి ప్రాజెక్టు సిబ్బంది విరాళముగా శ్రీ జహల్ 26 వేల రూపాయల్ని నేడు ముఖ్యమంత్రికి ప్రదర్శించారు.

రష్యా సాంకేతిక నిపుణుల బృందం నాయకుడు పెలిలియేవ్ కూడా ప్రసంగించాడు. ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ శ్రీ టి. నిర్మాణ్‌రాయ్ ధన్యవాదాలర్పించారు.

"హమీద్‌ధాం"

వారణాసి, అక్టోబర్ 15

హవల్దార్ అబ్దుల్ హమీద్ స్వగ్రామమైన యు. పి. లోని ఘాజీపూర్ జిల్లా ధమూపూర్ గ్రామానికి "హమీద్‌ధాం" అని పేరుపెడుతున్నారు.

నేటిఉదయం గ్రామస్తులంతా సమావేశమై తమగ్రామం పేరు మార్చుకు ఆమోదించారు

కసూర్ యుద్ధరంగములో అబ్దుల్ హమీద్ శాపోత్కుడుగా రెండు పాకిస్తానీ టాంకుల్ని ధ్వంసంచేసి కన్నుమూశాడు. ఆ వీరునికి పరమ వీరచక్ర ప్రసాదించబడింది.

పాకిస్తాన్‌చే మరి 42 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘన

ఐక్యరాజ్యసమితి అక్టో 15

నిన్న ఇచ్చట ప్రకటితమైన రెండు వార్తలవల్ల, పాకిస్తాన్ 42 సార్లు కాల్పుల విరమణను ఉల్లంఘించినట్లు భారత ప్రభుత్వం ఐక్యరాజ్య సమితికి వివరాదుచేసినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి రాధాకృష్ణన్-ప్రధాని శాస్త్రి సంప్రదింపులు

న్యూఢిల్లీ, అక్టో 15.

నిన్న భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను కలుసుకొని గంటకాలం వారితో సంప్రదించారు.

యుగోస్లావియా, ఆస్ట్రేలియా, రుమేనియా, ఇథియోపియాల నాయకులతో తాము చర్చించినవిషయాలను రాష్ట్రపతి ప్రధానికి వివరించి ఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

జకార్తాలో చైనీస్ విశ్వవిద్యాలయం భస్మీపటలం

జకార్తా, అక్టోబరు 15

నిన్న ఇక్కడ జరిగిన అల్లరులలో కమ్యూనిస్టు వ్యతిరేకులైన ముస్లింలు చైనీయులు నిర్వహిస్తున్న ఒక విశ్వవిద్యాలయానికి నిప్పు అంటించారు. ఈఅల్లరులలో ఒక చైనీస్ విద్యార్థి పైశాచికంగా దౌర్జన్యం జరిపారని 250 మంది గాయపడినారని పోలీసుల కథనాన్నిబట్టి తెలుస్తున్నది. జకార్తా శివార్లలోవున్న రివల్లి కాయానివర్సిటీని నిన్న కోపోద్రిక్తులైన ముస్లింలు సర్వనాశనం చేశారు. ఈ యూనివర్సిటీలో చదువుకున్న 500 మంది విద్యార్థులందరూ చైనీయులే.

విఫలమైన తిరుగుబాటు తర్వాత జకార్తాలో మొదటిసారిగా రెండు గంటలపాటు అల్లరులు జరిగాయి. అల్లర్లు జరిగేముందు ముస్లింలు వీధులగుండా నినాదాలు లేవదీస్తూ రివల్లి కాయా వర్సిటి చైనా గూఢచారులకు స్థావరమని, ప్రెసిడెంట్ సుకార్నోను పదవీ భ్రష్టుడ్ని చేయడానికి అక్కడే కుట్ర జరిగిందని కేకలు వేశారు.

ఏర్ మార్షల్ అర్జున్‌సింగ్ హెచ్చరిక

హైదరాబాద్‌లో శిక్షణపొందిన వైమానికులే యుద్ధరంగంల్లో అధికంగా విజయంసాధించారనివెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 15

పాకిస్తాన్‌తో భారతదేశంసాగించిన పోరాటం తొలిదశ ముగిసింది, కాని బహుశా ఏడుగాన్న యిన రెండోదశ ప్రారంభంకావచ్చని వైమానికదళ ప్రధానాధికారి ఏర్ మార్షల్ అర్జున్‌సింగ్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రక్షణకమిటీ ప్రత్యేక సమావేశంలో నేడు ఏయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ ఉపన్యసించారు. కాల్పుల విరమణ రేఖ వద్దఇప్పటికీ ఎంతోఅలజడి కొనసాగుతూనే వుందనీ, పాకిస్తాన్ ఇలాగే ప్రవర్తిస్తే మరో పెద్దపోరాటం చెలరేగే ప్రమాదంఉందనీ ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం సరిహద్దులలోని యుద్ధక్షేత్రాలలో పాకిస్తాన్ సేనలు మన జవానులపై బాంబులు వేస్తున్నాయి. శత్రుఘ్నులు పేల్చి కవ్విస్తున్నాయి. అయినా మన దళాలు పరిస్థితిని గమనించి అదుపులోనే వుంటున్నాం ఎప్పుడయినా రెండో పోరాటం జరగకుండా తప్పదని ఆయన చెప్పారు. అందుకోసం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్నిరంగాలలో సంసిద్ధంగా ఉండాలని, సైనికులలాగ దేశరక్షణ కోసం అన్నివిధాలా ప్రజల ఆశలకనుగుణముగానే పోరాడగలవని ఎయిర్ మార్షల్ హామీ యిచ్చారు.

భారతదేశానికి గల సహనానికి కూడా హద్దువుంది. తన ఆత్మ గౌరవాన్ని జాతీయ మర్యాదను రక్షించుకోడానికి భారతదేశం తనశక్తిని రుచి చూపిస్తుంది. ఆ శక్తినే పాకిస్తాన్ రుచిచూసింది అని ఆయన ఉద్ఘాటించారు.

వైమానిక దళ సిబ్బంది అధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ శాస్త్రి సమేతముగా ఈవేళ వైకౌండు విమానములో హైదరాబాదు వచ్చారు. ఆయన స్వయంగా నడిపిన ఈ విమానం ఈవేళ మధ్యాహ్నం లేగంపేట విమానాశ్రయం చేరుకున్నది. విమానాశ్రయములో స్క్వాడ్రన్ లీడర్ లీడర్ ఐ. ఎన్. శాలా స్వాగతం చెప్పారు. ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ యుద్ధ విమానాలు, బాంబర్ విమానాలు, రవాణాకు ఉపయోగించే విమానాలతో సహా దాదాపు ముప్పై రకాలను విమానాలను స్వయంగా నడపడములో నిపుణులు మన రక్షణ కోసమే మన దళాలు బాహోర్ రంగములో ప్రవేశించాయి పాకిస్తాన్ మాత్రం మన సరిహద్దుల మీదుగా అతిక్రమణ జరిపి ఛాంబ్ విభాగములో దురాక్రమణకు పూనుకుంది. అప్పుడే భారతదేశం తన వైమానికబలాన్ని ఉపయోగించాల్సి వచ్చింది. ఇంతవరకు మనసేనలు కేవలం ప్రతిక్రియగానే చర్యలను తీసుకున్నవి కాని ఎన్నడూ బాంబు జరుపలేదుఅని ఏర్ మార్షల్ పేర్కొన్నారు 1962లో వైమానికదళ శక్తిని యుద్ధరంగములోకి లాగింది కనీ పాకిస్తాన్ దాడిచేసింది. రెండు సార్లు కూడా శత్రువును అనువయిన ప్రదేశాలలోనే మన సేనలు పోరాడవలసి వచ్చింది. ఆ ప్రదేశాలలో వారికి అనుకూల పరిస్థితులు వున్నాయి. కాని ఈసారి భారత్ కాను కోరిన ప్రదేశాలలో శత్రువును దెబ్బతీసి ందని శ్రీ అర్జున్‌సింగ్ వక్కాణించారు.

పాకిస్తాన్ విమానాలు భారతీయ పారస్థావరాలపై బాంబులు కురిపించి పొరులలో భయాన్ని సృష్టించాలని ప్రయత్నించాయి. కాని భారతీయ విమానాలు అజ్జలకు కట్టుబడి పాక్ పారస్థావరాలపై బాంబులు వేయలేదని ఆయన అన్నారు.

వైమానికుల శిక్షణకు హైదరాబాద్ కేంద్రం

ఈపోరాటంలో పాల్గొన్న వైమానికులు, ఇతర నావిగేటర్లు హైదరాబాద్‌లోనే శిక్షణ పొందారని, వైమానిక బలం శిక్షణకు హైదరాబాద్ ముఖ్యకేంద్రమని, త్వరలోనే జాతీయ సంస్థగా ఒక వైమానికదళం అకాడమిని నెలకొల్పనున్నామని ఆయన వెల్లడించారు.

24 నంబర్ విమానాల ఉత్పత్తి మరుకుగా సాగుతూవుందనీ ఇండియాకు కొన్ని మిగ్ విమానాలు మాత్రమే వున్నందువల్ల ఇటీవలి పోరాటంలో జాగ్రత్తగా వాడవలసి వచ్చిందని, మిగ్ విమానాల ఉత్పత్తి కూడా మరుకుగానే సాగుతూవుందని కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ అర్జున్‌సింగ్ చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వాగతం

సమావేశ ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్‌కు స్వాగతము చెబుతూ వైమానికబలం సాహసాన్నిచూసి దేశం గర్విస్తూ వుందని, వారందరికి తమ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

ఈసారి పోరాటంలో భారతదేశం ఒక నవభారతంగా ఉద్భవించిందని, సరిహద్దులలో ప్రమాదం పొంచివుందికాబట్టి ప్రజలు సర్వసన్నద్ధులై వుండాలని, ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగుకోట్ల ప్రజలు వైమానిక బలానికి సర్వసహాయం చేయగలరని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పంజాబీసభ సమావేశంలో ప్రసంగం

మాతృదేశ గౌరవప్రతిష్ఠలు పాతతరమువారికి ఎంత ప్రియమైనవో యువతరంవారికి కూడా అంతే ప్రియమైనవన్న సత్యసత్యం ఇటీవలి భారత-పాకిస్తాన్ సాయుధ సంఘర్షణలో విస్పష్టమైనదనీ ఆఉత్తేజంతోనే భారత

(వివరిపేజీ చూడుడు)

భారతప్రధానితో రష్యా రాయబారి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15

భారతదేశంలోని సోవియట్ రాయబారి నిన్న స్వదేశంనుండి ఢిల్లీ చేరుకున్నారు. నిన్నరాత్రి వీరు భారత ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకొని, తమ ప్రధాని పంపిన సందేశాన్ని వారికి చెప్పినట్లు తెలియవస్తున్నది.

తమదేశంలో ప్రవేశపెట్టబడనున్న ఆర్థిక సంస్కరణలను గూర్చి కూడా రష్యా రాయబారి భారతప్రధానికి వివరించారు.

దేశరక్షణనిధివసూలుకు అంధబాలుని దీక్ష

బొరంగాబాదు, అక్టోబరు 15

యుద్ధరంగములో మన సైనికులు ప్రదర్శిస్తున్న శౌర్య సాహసాలకు ఉత్తేజితుడైన మురళీధర్ అనే అంధబాలుడు ఇంటింటికి తిరిగి దేశరక్షణ నిధికి 51 రూపాయలువసూలుచేశాడు. పర్భనీజిల్లాలోనిఉప్పల్ ఇతనిస్వగ్రామం ఈ నిధిని ప్రత్యేకంగా యేర్పాటు చేసిన బహిరంగసభలో జిల్లాకలెక్టరుకు అందచేశారు.

నిధిలో తిరగవద్దనీ, పర్యటనాలకు లోనౌతావని ఎంతచెప్పినా వినకుండా ఈ అంధబాలుడు నిధి వసూలుకుపూనుకొన్నాడు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

దిగువ నుదాహరించిన పనికి నిర్ణీత ఫారమ్‌ను చూపించి డిపాజిట్ రు. 10/-తో ఎగ్జిబిషన్ ఆఫీసు ముకరంజాహైరోడ్ హైదరాబాద్ నుండి పొంది పీల్డు లెండర్ పంపవలెను.

పని పేరు	అంచనా ఖరీదు	డిపాజిట్	పూర్తి చేయవలసిన గడువు
ఎగ్జిబిషన్ ఆఫీసుకు అదనపు కట్టడములు, మార్పులు.	రు. 20,000/-	రు. 500/-	2 నెలలు

టెండర్ పంపుటకు ఆఖరు తేది 25-10-65 సా॥ 5-30 గం. అదేరోజు సా॥ 6-00 గం. తెరువబడును. డిపాజిట్లు ఎగ్జిబిషన్ ఆఫీసులో వసూలు చేయబడును. ప్లాన్‌ఫారం 20-10-65 నుండి లభించును.

మేనేజర్

పాకిస్తాన్‌చే సింధునదీ జలాల ఒప్పందం ఉల్లంఘన

ఒప్పందంకింద సొమ్ము చెల్లించుటకు భారత వ్యతిరేకత

న్యూఢిల్లీ, అక్టోబరు 15

సింధు నదీజలాల ఒప్పందప్రకారం పాకిస్తాన్‌కు చెల్లించేసొమ్మును, యుద్ధప్రయత్నాలకు వినియోగించనని పాకిస్తాన్ హామీ నివ్వాలని భారతదేశము కోరినట్లు తెలియవస్తున్నది. సింధూనదీ జలాల ఒప్పందం ప్రకారం సవంబరు ఒకటవతేదీన భారతదేశం పాకిస్తాన్‌కు ఎనిమిదికోట్ల రూపాయలను చెల్లించవలసి ఉన్నది.

ఈఒప్పందం ప్రకారం భారతదేశం చెల్లించే సొమ్మును సింధునదీ జాలువల నిర్మాణానికి మాత్రమే వాడవలసి ఉన్నది.

పాకిస్తాన్ ఈసొమ్మును యుద్ధప్రయత్నాలకు ఖర్చుచేయటంద్వారా ఒప్పందానికి భంగం కల్గిస్తున్నపుడు, భారతదేశం దానికి కట్టుబడిఉండటంలో అర్థంలేదని ఉన్నతవర్గాల వారనుకుంటున్నారు.

అయూబ్‌ఖాన్‌చే పాక్ అగ్రస్థావరాల సందర్శన

కరాచి, అక్టో 15

ఇండియా - పాకిస్తాన్ యుద్ధ విరమణ తేది వెంట తమ అగ్రస్థావరాల పర్యటించి ప్రసిడెంట్ అయూబ్‌ఖాన్ సైనికులకు యానీ ఫారములు పంచిపెట్టారు. పాకిస్తాన్ భారత దేశంతో శాంతియుతంగా మనదలుస్తున్నదని ఇందుకుగాను ఇండియా మొదలు యుద్ధవిరమణను పాటించాలనికోరారు వీరు.

ఫక్రూన్ల స్వయం నిర్ణయ అధికారాన్ని అపహరించిన పాకిస్తాన్

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఆఫ్గన్ ప్రతినిధి విమర్శ

ఐక్యరాజ్యసమితి, అక్టో 15

కాశ్మీరు ప్రజల కంటే అత్యధిక సంఖ్యాకులయిన ఫక్రూన్ ప్రజలస్వయం నిర్ణయాధికార హక్కును పాకిస్తాన్ ప్రభుత్వం అపహరించిన ఉదంతాన్ని మరొకసారి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆఫ్గనిస్తాన్ ప్రతినిధి ప్రస్తావించారు.

ఈ సమస్య శాంతియుతంగా ప్రజల వాంఛకు అనుగుణముగా, న్యాయముగా పరిష్కరింపబడుతుందన్న ఆశాభావాన్ని ఆఫ్‌గన్ ప్రతినిధి పస్కాల్ వ్యక్తపరచారు.

భారత-పాకిస్తాన్ సంఘర్షణను ప్రస్తావించి, వీరు, ఈ సంఘటనలు తమ తీవ్రతో విచారాన్ని కలుగచేశాయన్నారు.

రక్త పాతానికి కారణమైన యుద్ధాలను అరికట్టటం ప్రస్తుత కర్తవ్యము అన్నారు.

శాంతిసాధనకు ఇంతవరకూ ఎంతో కృషి జరిగిందనీ, అది ఫలించి త్వరలో శాంతి నెలకొంటుందన్న ఆశాభావాన్ని ఆఫ్‌గన్ ప్రతినిధి వ్యక్తం చేశారు.

ఉభయపక్షాల సాయుధ బలగాల ఉపసంహరణ సమస్య

తమ ప్రతినిధి సమక్షంలో కార్యక్రమం నిర్ణయించుకోమ్మని ఉథాంట్ సూచన

ఐక్యరాజ్య సమితి అక్టోబరు 15

భద్రతా సమితి సెప్టెంబర్ 20,27 తేదీలలో ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నట్లు భారత, పాకిస్తాన్ దేశాలు, ప్రస్తుత పరిస్థితులలో తమంతతాము తమ సాయుధ బలాలను, మరొకసారి సమితి తోడ్పాటుకలుగజేసుకోకుండా, ఉపసంహరించే అవకాశం లేదని భద్రతా సమితికి సమర్పించిన రిపోర్టులో ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పేర్కొన్నారు ఈ రిపోర్టును కార్యదర్శి నిన్న సమర్పించారు

ఉభయపక్షాలూ, విచారించి, తమ సాయుధ బలగాల ఉపసంహరణకు కార్యక్రమాన్ని త్వరలో నిర్ణయిస్తారన్న ఆశాభావాన్ని వీరు వ్యక్తం చేశారు.

ఒకవేళ, తమ విజ్ఞప్తి ఫలించనట్లయితే, ఇందుకు తాము ఈ దిగువ చర్యలు తీసుకోదలచామన్నారు. ఉభయపక్షాలకూ ఆమోదార యోగ్యులయిన వారిని తాము సూచిస్తామని, వారు ఉభయపక్షాల సైనిక ప్రతినిధులమా సమావేశపరచి, సాయుధ బలగాల ఉపసంహరణకు,ఉభయపక్షాలకూ ఆమోదార యోగ్యమయిన పథకాన్ని రూపొందించుటకు సాయపడతామని, అట్టి సమావేశం, రంగంలోగాని, లేక ఐక్యరాజ్య సమితిలోగాని జరుగవచ్చని ఉథాంట్ సూచించారు.

ఉభయపక్షాల బలాలు అతి సన్నిహితంగా ఉంటుటచేత, వీరొకవిధంగా తిరిగి సంఘర్షణ ప్రజ్వరిల్లే అవకాశం ఉంటుంది కనుక, అటువంటి ప్రాంతాలలోని ఉభయపక్షాల బలాలను, తగినంతమేర వెనుకకు రప్పించాలని తాము భారత, పాకిస్తాన్ దేశాలకు సూచించినట్లు కూడా కార్యదర్శి పేర్కొన్నారు కాని, ఇంతవరకూ ఈ ప్రతిపాదనపై రెండుదేశాలనుండి సమాధానం రాలేదని కూడా వీరు చెప్పారు.

"జకార్తా"లో ఇండోనేషియా ఆర్థిక సంక్షోభం

ఆర్థికరంగం కుదేలు

జకార్తా, అక్టోబరు 15

ఇండోనేషియా ఆర్థికరంగం కుదేలయ్యే పరిస్థితి ఏర్పడినదని ఇండోనేషియా ఆర్థికమంత్రి ఆదిత్యవర్మన్ ఒప్పుకొన్నారు. ఇండోనేషియా ఆర్థికరంగం కుదేలయ్యే పరిస్థితి ఏర్పడినదని ఆర్థికమంత్రి ఆదిత్యవర్మన్ ఒప్పుకొన్నారు. ఇండోనేషియా ఆర్థికరంగం కుదేలయ్యే పరిస్థితి ఏర్పడినదని ఆర్థికమంత్రి ఆదిత్యవర్మన్ ఒప్పుకొన్నారు.

నేడే చూడండి.

అంతస్తులు

అమర్ టాకీస్

చిల్కలగూడ

ప్రతిరోజు 3 ఆటలు :
2-30, 6-00, 9-30

నేడు, రేపు

ఉ॥ 11-0 గం.

ప్రత్యేక ఆట:

కుటుంబ గౌరవం

(తెలుగు)

శ్రీ: ఎన్. టి. రామారావు, సావిత్రి, కన్నాంబ, రాజనాల.

ప్రభాత్ - హైదరాబాద్

2 వ మహత్తర వారం

నైట్స్ ఎరౌండ్ ది వరల్డ్

(వయోజనులకు మాత్రమే)

THE NEW SUPER SHOW OF SHOWS

NIGHTS AROUND THE WORLD

TECHNICOLOR TOTALSCOPE

STARRING DEAN MARTIN JULIETTE GRECO

A NORONHA PRIVATE LTD. RELEASE

శ్రీ: డివిడ్ స్ట్రిక్, లూసీ.

జమ్‌ఖుద్ మహల్

(సూర్య ఫిల్మ్-కండిషన్డు) హైదరాబాద్

రోజు 3 ఆటలు:
3-30, 6-30, 9-30

అద్భుతాకర్షణలు:

(1) టెన్ టెలీస్ ఆఫ్ స్పీల్స్.

(2) టేటన్ బన్ని

హన్సా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి!

మనుషులు మమతలు

(A)

డి వన్ : 2-00, 5-30, 9-00

నట్ షో : 2-30, 6-00, 9-30

మరియు

రామా - వరంగల్

చాంద్రి విశ్వావసు సం॥
ఆశ్వయుజ బహుళ షష్ఠి
వ 3-17 మృగశిర ఉ 7—1
ఉపరి ఆర్ద్రా తె 6—1
వర్జ 3—4 మొ: 4-36 వరకు
[శాలివాహనశకము: 24-7-1887]
16—10—1965 శనివారం

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

16 అక్టోబరు 1965 శనివారం

భారత్‌పై అమెరికా, బ్రిటన్‌ల ఒత్తిడి

—o—

ఇండియా—పాకిస్తాన్‌ల మధ్య అస్థిమిత యుద్ధవిరమణ ఏర్పడినది మొదలుకొని భారత్‌పై అమెరికా, బ్రిటన్‌ల ఒత్తిడి హెచ్చుతున్నది. ఈ దేశాలు దురాక్రమణదారగు పాకిస్తాన్‌ను ప్రత్యక్షంగాను రోక్షంగాను బలపరస్తుండటమేగాక ఇండియా మెడలు వంచి ఏదో విధంగా రాజీకి ఒప్పించాలని ప్రయత్నిస్తున్నాయి. కమ్యూనిస్టు రాజ్యాల దురాక్రమణ నెదుర్కొనడానికని పాకిస్తాన్‌కు అమెరికా ఉల్వాగా ఇచ్చిన ఆయుధ సామగ్రిని భారత్‌పై ఆ దేశం వాడినా దానిని దురాక్రమణ దారని అమెరికా, బ్రిటన్‌లు గుర్తించలేదు. పైపెచ్చు రెండు దేశాలు సమానమేనని ఇండియా — పాకిస్తాన్‌లకు ఇవి ఆయుధ సహాయాన్ని అపివేశాయి. భారతదేశం అమెరికా లేక బ్రిటన్ నుండి కేవలం సహాయంగా పొందిన ఆయుధాల పాకిస్తాన్‌తో జరుపవలసి వచ్చిన పోరాటంలో ఏమాత్రం వాడలేదన్నది ఆ దేశాలు గ్రహించి ఉండి కూడా విపరీతంగా ప్రవర్తించడం అందరినీ ఆశ్చర్యపరుస్తున్నది.

పాకిస్తాన్‌తో కాశ్మీర్ విషయమై ఏదో విధంగా రాజీకి రావాలని ఇతర విధాల గూడా ఒత్తిడి తెస్తున్నది. కేవలం ఆయుధ సామగ్రి సహాయమే కాదు. ఆర్థిక సహాయం ఆహార ధాన్యాల సహాయాలను గూర్చి అపివేస్తామని బెదిరిస్తూ ఆహార ధాన్యాలకు గూడా రాజీకీయాలను ముడి పెడుతున్నది. అమెరికా మనకు ఇస్తున్న ఏ సహాయమైనా ఋణరూపంలోనేగాని దానంగా కాదు. ఈ ఋణాలకు వడ్డీ చెల్లిస్తున్నాము. వడ్డీ రేటుగాని ఆ దేశం సరఫరా చేసే సామగ్రికి గాని ధరలు స్వల్పంగా లేవు. ఇట్టి అవాంఛనీయమైన ఒత్తిడులకు గురికాకుండా ఉండటానికై ఆహార విషయకంగా కాని లేక సైనిక ఆర్థిక విషయాలలోగాని మనం మన కాళ్ళపై నిలబడేలా స్వయం సమృద్ధతను సాధించుకోవలసి ఉన్నది.

పాశ్చాత్య వర్గాలు ఏ అంతర్జాతీయ క్లిష్టాంశాలను పరిష్కరింపవలసి వచ్చినా భద్రతా సంఘం ద్వారా సాధారణ తీర్మానాలను లేక నిర్ణయాలను చేయించి వాని అమలు వివరాలలోకి వచ్చేసరికి తమకు అనుకూలమైన విధంగా మలుపడానికి ప్రయత్నించడం జరుగుతున్నది. ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఇప్పుడేర్పడిన యుద్ధ విరమణ సైన్యాల ఉపసంహరణ విషయంలో గూడా అంతేను.

సోవియట్ ప్రధాని కోసిగిన్ ఇండియా - పాకిస్తాన్‌ల నాయకులగు ప్రధాని శాస్త్రి పాక్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌లు తమ భూభాగంలో ఎచ్చటనైనా సమావేశమై కాశ్మీర్ సమస్యపై సంప్రదింపులు జరుపుకొని ఒక పరిష్కారానికి రాదలుస్తే ఆహ్వానిస్తామని, ఈ రెండు దేశాల మధ్య సామరస్య సాధనకు తమ సుహృద్భావాన్ని వినియోగిస్తామని ఒక ప్రతిపాదన చేశారు. పాకిస్తాన్ ఇండియాపై సోవియట్ ప్రభావం పెరుగడానికి పాశ్చాత్య రాజ్యాలకు ఇష్టం లేదు కావున అవి సమితి ఆధ్వర్యంలోనే కాశ్మీర్ సమస్యపై ఒక ఒప్పందానికి ఈ రాజ్యాలు రావాలని కోరుతున్నాయి. యునైటెడ్ స్టేట్సు అధ్యక్షుడు పూర్వం ఈ ఇరువురు నాయకులను తమ దేశానికి రమ్మని ఆహ్వానించిరీరు ప్రయాణమయ్యే సన్నాహంలో ఉండగా తమకు తీరిక లేదని, ప్రస్తుతానికి ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని కోరారు. ఇప్పుడు తిరిగి ప్రధాని శాస్త్రి, అయూబ్ ఖాన్‌లు వాషింగ్టన్ రావాలని తమ ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక తదితర సహాయాలు పరస్పర సంబంధాల గూర్చి చర్చించుకొనవచ్చని కోరుతున్నారు.

ఒక దేశపు దయాదాక్షిణ్యాలు లేక ఇచ్చే సహాయం ప్రాతిపదికగానే భారతదేశం అస్థిత్వం ఉంటుందని పాశ్చాత్య రాజ్యాలు తలుస్తే అది కేవలం భ్రమ అని చెప్పాల్సి ఉంటుంది. ఏ దేశం ఇచ్చే సహాయమైనా నిర్నిబంధంగా ఉండాలి కాని రాజకీయ తదితర ఉచ్చులను భారతదేశం సహించదు. తన భౌగోళిక సమగ్రత్వం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిరక్షణకు ఎట్టి ఇబ్బందు నైనా ఎదుర్కొనడానికి ఎట్టి త్యాగాలనైనా చేయడానికి మన దేశం సర్వదా సంసిద్ధమే. ఈ అంశాన్ని గ్రహించి పాశ్చాత్య వర్గాలు న్యాయమార్గంలో వ్యవహరించాలి. 'ఇవి తమపాక్ ధోరణిని విడనాడటంవల్ల ప్రపంచ శాంతికి భారత ఉపఖండంలో శాంతికి దోహద మివ్వగలవు.

జనవాక్య సేకరణ నినాదం

ఉన్న సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సమస్యలను తెచ్చిపెట్టే ప్రమాదం

కాశ్మీరులో జనవాక్య సేకరణ ప్రవేశపెడితే కాకూడదని న్యూయార్క్ టైమ్సు పత్రిక కొద్దిరోజుల క్రితము ఒక సంపాదకీయములో ప్రకటించింది అమెరికా పత్రికల అభిప్రాయంకూడా ఇదే. నిజానికి కాశ్మీరులో జనవాక్య సేకరణ అన్నది ఈనాడు పాకిస్తాన్ చేస్తున్న నినాదం మాత్రమే ఈ నినాదము వెనుక పాకిస్తాన్ ఉద్దేశ్యం కాశ్మీరును కబళించడమే.

నిజానికి పొరుగు రాజకీయ సమస్యకు పరిష్కార సాధనముగా జనవాక్య సేకరణ సూత్రాన్ని ప్రపంచం యెన్నడూ ఆమోదించలేదు. అంతర్జాతీయన్యాయ శాస్త్రం ఆ సూత్రాన్ని గుర్తించలేదు. 19 వ శతాబ్దానాటి ఐరోపా చరిత్రను పరిశీలిస్తే జనవాక్య సేకరణనినాదాన్ని కొందరు తేలదీసినా దానిని ఆచరణ సాధ్యమైన పరిష్కారమార్గంగా చాలా సందర్భాలలో ఆమోదించడం జరుగలేదు. ఆ సూత్రాన్ని ఆమోదించి జనవాక్య సేకరణ జరిగిన కొన్నిసందర్భాలలో సైతం అదిఉన్న సమస్యలను తీర్చకపోగా అనేక ఇతర సమస్యలను తెచ్చిపెట్టింది.

కొన్ని జనవర్గాల ప్రాంతాల భవితవ్యాన్ని నిర్ణయించేందుకు జనవాక్య సేకరణ సూత్రం ఫ్రెంచి విప్లవ కాలములో మొదట అనుసరించ బడింది. ఫ్రెంచి రిపబ్లిక్, ఆతరువాత మొదటి నెపోలియన్ ఇతర దేశాలపై దండయాత్రలు చేసి కబళించిన ప్రాంతాలను తమ ఆధీనంలో ఉంచుకొనేందుకు గాను ఈ సూత్రాన్ని అమలుజరిపారు. కాని 1815 లో వియన్నా కాంగ్రెస్ ఈ సూత్రాన్ని పక్కనపెట్టి పూర్తిగా తిరస్కరించింది. 1848 లో ఐరోపాలో జాతీయోద్యమాల వెల్లువసందర్భంగా తిరిగి ఈ నినాదానికి ప్రాణప్రతిష్ఠ జరిగింది. కాని 1867 లో జనవాక్య సేకరణ జరుపకుండా ప్రష్యా స్లెస్విగ్‌ను, 1871లో అల్సాస్ లొరైన్‌ను కబళించడములో జనవాక్య సేకరణ నినాదానికి కావుదెబ్బ తగిలింది. కాన్సా, అర్‌నియాల పాలనాధికారాన్ని నిర్ణయించేందుకు 1888లో ఆంకాన్ సంధిలో జనవాక్య సేకరణ జరగాలన్న నిబంధన చేర్చబడినా ఇతరరూపు అది అమలుజరగనే లేదు

దౌత్యరంగములో జనవాక్య సేకరణ సూత్రానికి స్థానం లేకపోయినా అనేక మంది అంతర్జాతీయ న్యాయశాస్త్రజ్ఞులు దానిని గర్హించినా, ప్రపంచమే ఆసూత్రాన్ని నిస్సంకోచంగా స్వయము నిర్ణయాధికారము అనే మారు పేరుతో జనవాక్య సేకరణ నినాదము మళ్ళీ ప్రపంచ సంగ్రామ కాలములో వినిపించింది. కాని 'రహస్య సంధుల' క్రింద మిత్రరాజ్యాలు తమ బాధ్యతలు ప్రయోజనాల దృష్ట్యా క్రియా మైనర్ సిరియా, మెసొపొటేమియాలను ఎట్టి జనవాక్యమూ లేకుండానే పంచుకున్నాయి.

20 వ శతాబ్దిలో ఐరోపాలో జనవాక్య సేకరణ

1919లో ప్యారిస్‌లో శాంతి మహాసభ ప్రారంభమైనప్పుడు యుద్ధంలో విజయాన్ని సాధించిన మిత్రరాజ్యాలు సంగ్రహము నిర్ణయాధికార సూత్రాన్ని స్వప్రయోజనము కోసము వినియోగించుకున్నాయి. కాని స్వయము నిర్ణయాధికారము ద్వారా తమ సామ్రాజ్య కాంక్ష తిరస్కరింపబడే ప్రమాదము ఏర్పడినప్పుడు మాత్రము మిత్ర రాజ్యాలు ఆ సూత్రాన్నే నిరాకరించాయి. కాని యుద్ధములో అపజయము పొందిన దేశాల అధికారము కాని వాటి భూభాగాలు కాని తగ్గిపోగలవనే సమ్మకం కుదిరినప్పుడు మాత్రము ఆ ప్రాంతాల ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని ప్రసాదించాయి. అర్‌సాసే, లొరైన్‌లలో జనవాక్య సేకరణ జరపవలసిన అవసరాన్ని గురించి యూరోపియనులూ, అమెరికన్‌లూ సుమారు 50 సంవత్సరాలపాటుఅలోచిస్తూవచ్చారు. మొదటి ప్రపంచ యుద్ధము ప్రారంభం కాగానే, పశ్చిమ ఐరోపాలో లిబరల్ వర్గమూ, ఫ్రాన్స్ లో సోషలిస్టు వర్గమూ, బ్రిటన్‌లో లేబర్ పక్షీయులూ, జర్మనీలో కొంతమంది సోషలిస్టులూ జనవాక్య సేకరణ నినాదాన్ని సమర్థించారు. జర్మనీ, ఫ్రాన్సుల మధ్య ఎంతో కాలముగా రగులుతున్న వివాదాన్ని పరిష్కరించేందుకు అల్‌సాసే, లొరైన్ రాష్ట్రాలలో జనవాక్య సేకరణ జరగడము మంచిదని వారు భావించారు. కాని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులు ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ వచ్చారు. పారిస్ శాంతిమహాసభకు హాజరైన ప్రతినిధులెవ్వరూ జనవాక్య సేకరణ జరగాలన్న సూచన చేసినట్లులేదు. ఫలితంగా అల్‌సాసే లొరైన్‌లు ఫ్రాన్సులో చేరిపోయాయి.

ఆస్ట్రియా నుంచి వేరుచేయదలచుకున్న ప్రాంతాలన్నింటిలోనూ జనవాక్య సేకరణ జరగాలని ఆస్ట్రియా ప్రభుత్వం మిత్రరాజ్యాలకు సూచించింది. 1919 జూన్‌లో ఆస్ట్రియా ప్రతినిధివర్గం వాయకుడు డా॥ రెయినర్ ఇందుకు సంబంధించిన వివరాలతో ఒక ప్రతిపాదన చేశాడు. కాని మిత్రరాజ్యాల ఉన్నత సమితి ఆస్ట్రియా ప్రతిపాదనలనుతిరస్కరించింది. కాని శారీరియా దక్షిణ భాగంలో క్లాగెన్‌ఫర్టు ప్రాంతంలోమాత్రం ఆస్ట్రియాయోర్కెను అంగీకరించింది. జనవాక్య సేకరణ జరుగుతుందనే వరతుపై అప్పగింత జరగాలని ఆస్ట్రియా స్పష్టంగాకోరినా పశ్చిమ హంగరీ ఆస్ట్రియాకు ధారాదత్తం చేయబడింది.

గతంలో ఆస్ట్రియాకు చెందిన రెండు ప్రాంతాలలో జనవాక్య సేకరణ జరిపించాలని పారిస్ మహాసభ తలపెట్టింది. ఆ ప్రాంతాలలోని పోలిష్ ప్రజలు చారిత్రిక సాంస్కృతిక కారణాలపై తూర్పు గలీషియా తమకు చెందాలని వాదించారు. యూక్రెయినులు జాతి సంబంధమైన కారణాలపై ఆ ప్రాంతం తమకు చెందాలను వాదించారు. ఆ ప్రాంతంలో నెలకొల్పబడిన ఒక ప్రభుత్వం 1918 నవంబరు 1వ తేదీన స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. కాని ఆ ప్రాంతముపై ఆధ్వర్యాన్ని పోలెండుకు అప్పగిస్తూ ఉన్నత సమితి 1919 జూన్ 25 వ తేదీన ఒక నిర్ణయం చేసింది. తూర్పు గలీషియాలో 27 ఏళ్ళపాటు పోలెండు పాలన చేయవచ్చునని ఆ తరువాత జనవాక్య సేకరణ జరగాలనీ మిత్రరాజ్య ఉన్నత మితి 1919 నవంబరు 21 వ తేదీన దేశించింది.

కాని పోలిష్ ప్రభుత్వం ఈ పరకు అను తిరస్కరించింది. ఫలితంగా 1919 డిసెంబరులో జనవాక్యసేకరణ ప్రతిపాదనకు స్వస్తి చెప్పబడింది.

అంతకుముందు హంగరీభాగాలుగా వున్న స్లొవేకియా, ఉక్రాయిన్‌లలోనూ, డ్యూషీలోనూ జనవాక్యసేకరణ జరగాలని తలపెట్టబడింది. అందుకు జనవాక్యసేకరణసంఘాన్ని కూడా నియమించడము జరిగింది. కాని అనేక ఇబ్బందులు రావడమువల్ల జనవాక్య సేకరణ ఆచరణసాధ్యం కాదని మిత్రరాజ్యాల ఉన్నతసమితి 1920 జూలై 11వ తేదీన ప్రకటించి ఆ ప్రతిపాదనను విరమించుకొంది.

లాటిన్ అమెరికాలో జనవాక్య సేకరణ ప్రయత్నాల వైఫల్యం

దక్షిణఅమెరికా పశ్చిమ తీరములో ఉన్న టాక్నా, అర్టియా అనే రెండు రాష్ట్రాలలో జనవాక్య సేకరణ జరపడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రాంతం విస్తీర్ణము 9,000 చదరపు మైళ్లు. 1883 సంవత్సరపు అన్కాన్ సంధి నిబంధనలనుబట్టి ఈ ప్రాంతంలో జనవాక్య సేకరణ జరపవలసివచ్చింది. చిలీ, పెరూలు ఇందుకు అంగీకరించాయి. ఈ సంధి జరిగిన 42 సంవత్సరాల తర్వాత అమెరికా అధ్యక్షుడు స్వయంగా ఇచ్చిన తీర్పునకు అనుగుణముగా ఈ ప్రాంతంలో జనవాక్యసేకరణకై ప్రయత్నము జరిగింది. ఈ ప్రాంతంలో ఇందుకు అనుకూలమైన వాతావరణంకల్పించడానికి పదినెలలు నిర్విరామంగా కృషిచేసిన తర్వాత ఇది ఫలప్రదమవడే విషయముకాదని తెలుసుకొన్నారు. ఫలితంగా ఈ ప్రయత్నం విరమించడము జరిగింది. ఈ ప్రాంతముపై వచ్చిన వివాదాన్ని 1929లో మరో విధంగా పరిష్కరించడము జరిగింది. ఇదే విధముగా విల్మా విషయమై వచ్చిన వివాదాన్ని జనవాక్యసేకరణద్వారా పరిష్కరించడానికి ప్రారంభించిన ప్రయత్నాలను వానవాణాతి సమితి విరమించవలసి వచ్చింది.

కొంతమంది మేధావులు ఈ పద్ధతి ఉత్తమమైనదని అభివర్ణించడం జరిగింది. కాని ఆచరణలో ఇందుమూలముగా అనేక క్లిష్ట సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది. జనవాక్య సేకరణ జరగడానికి ముందు ఆ ప్రాంతంలో ఎటువంటి సంఘర్షణలు, చెలరేగకుండా ఉభయ పక్షాలనూ అదుపులో ఉంచేందుకు పోలీసు బలగం యేర్పాటు కావాలి. అక్కడ ఉద్రిక్తత లేకుండా చూడాలి. సామరస్య పూర్వకమైన వాతావరణం కల్పించాలి. ఇది చాలా కష్టం. ఒకవేళ అది ప్రయత్నంమీద ఇటువంటి వాతావరణం కల్పించినా జనవాక్య సేకరణ జరుగుతుందనేరికి లేదుపోని జాతీయ దురభిమానాలు, ప్రాంతీయ దురభిమానాలు జయలు దేరతాయి. లంచాలు ఇచ్చి, బలవంత పెట్టి, భయపెట్టి ప్రజలను తమవైపు తిప్పుకోవడానికి ఉభయపక్షాలూ ప్రయత్నిస్తాయి. ఫలితంగా ప్రజలు తమ అభిప్రాయాన్ని నిర్భయంగా, స్వేచ్ఛగా, కేవలం, తమ ఇష్టానుసారంగా వెల్లడి చెయ్యడానికి అవకాశం ఉండదు. పరిస్థితుల ప్రాబల్యానికి తలఒగ్గి ప్రజలు ఓటు చెయ్యడం జరుగుతుంది. సార్లాండ్‌లో మూడుసార్లు జరిగిన జనవాక్య సేకరణ ఫలితాలనుబట్టి ఈ విషయం విదితం కాగలదు. 1935 జనవరి 18 వ తేదీన జరిగిన జనవాక్య సేకరణనుబట్టి ఈ ప్రాంతాన్ని జర్మనీలో కలిపారు. ఆ తర్వాత 1947లో మళ్ళీ జరిగిన జనవాక్య సేకరణ ఫలితంగా ఈ ప్రాంతాన్ని ఫ్రాన్సులో విలీనం చెయ్యవలసి వచ్చింది. కాని 1955లో మూడవసారి జరిగిన జనవాక్య సేకరణనుబట్టి ఈ ప్రాంతాన్ని తిరిగి జర్మనీలో కలపవలసి వచ్చింది.

రెండు ప్రపంచ యుద్ధాల అనంతరము ఇదికేవలం అసాధ్యమైన పద్ధతి అని అందరూ గుర్తించారు. వివాదాస్పదమయిన ఆయా ప్రాంతాలలో సాధారణ ఎన్నికలు జరపడం ద్వారా ఆ ప్రాంతాన్ని ఏ దేశంలో చేర్చాలో నిర్ణయించడం హర్షణీయమేఅయినా అచరణ సాధ్యం కావడం లేదు.

1945 నాటి పాట్స్‌డామ్ ఒప్పందానికి అనుగుణముగా తూర్పు ప్రశ్నిమ జర్మనీలను కలిపివేయ్యవలసి ఉన్నది. ఏ పద్ధతిలో యీ

(మిగతా 4 వ పేజీలో)

అమెరికాతో పోరుకు చైనా ఉబలాటం

పోరాటంవల్ల వచ్చే అవాంతరాలను ఎదుర్కొనే శక్తి ఉన్నట్లు చెన్ యీ ప్రకటన

ప్యారిస్ అక్టోబరు 15

అమెరికాతో పోరాడటము వల్ల ఉత్పన్నమయ్యే ఏ ప్రతికూలతనైనా ఎదుర్కొనడానికి తయారుగా ఉండవలసిందేనని కమ్యూనిస్టు చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ చెప్పినట్లు నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

కంబోడియా రాజు నరోదం సిహనౌక్ గౌరవార్థము ఏర్పరచిన విందులో ప్రసంగిస్తూ చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ తీవ్రమైన పోరాటాన్ని జరుపవలసివున్నదీ, దానివల్ల ఏర్పడే ప్రమాదాలను తట్టుకొనవలసిన అవసరమున్నదీ యదార్థమేనంటూ విజయానికి ఇదే మార్గము అన్నారు. అమెరికాను సంపూర్తిగా ఓడించుటకు ఎట్టి అవాంతరాలనయినా ఎదుర్కొనగల ధైర్యము చైనాకున్నది అని చెన్ యీ స్పష్టంచేశారు

శాము సెప్టెంబరు 29 వ తేదీన ప్రతినిధులగోష్ఠిలో అమెరికాను తీవ్రముగా విమర్శించడాన్ని చూపి చైనా కయ్యాలమారి కోడిపుంజులా ప్రవర్తిస్తున్నదని కొందరన్నారని చెబుతూ చెన్ యీ ఇలా తమను వర్ణించేవారు ఛాతైషేక్, కృశ్చేవ్‌ల వలె లొంగుబాటు తత్త్వాన్ని మేము ప్రదర్శించాలని కోరుతున్నారని కాని మేము వారి అదర్శాన్ని పాటించదలచలేదని అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఊగిసలాటలు లేకుండా దృఢంగా ఎదిరించటంతనే మార్గాన్నే చేపడతామని ప్రకటించారు. -----

భారత-పాకిస్తాన్‌లకు ఉథాంట్ వ్రాసిన లేఖల విడుదల

ఐక్యరాజ్యసమితి, అక్టో 15

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి, భారత పాకిస్తాన్ దేశాలకూ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, భద్రతాసమితి అధికార ప్రతాలుగా నిన్న విడుదలయినాయి. వీటిలో ఉథాంట్ పాకిస్తాన్‌కు వ్రాసిన మాటు, భారతదేశానికి వ్రాసిన మూడు మాటులూ ఉన్నాయి. -----

భారత - పాకిస్తాన్ వివాదాలపై శ్రీ స్వర్ణసింగ్, గ్రోమికోల చర్చలు

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 15

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్, సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో నిన్న రెండున్నర గంటల పాటు చర్చలు జరిపారు.

భారత-పాకిస్తాన్ వివాదపు వివిధ విషయాలనూ వీరిరువురూచర్చించినట్లు సంప్రదింపులు సంతృప్తికరంగా సాగినట్లు భారత ప్రతినిధి వర్గాలవారుచెబుతున్నారు.

పాకిస్తాన్ యుద్ధ సన్నాహాలు

కొండ జాతులవారికి సైనిక శిక్షణ ఇచ్చి కాశ్మీర్‌పైకి పురిగొల్పే ప్రయత్నం

న్యూయార్క్, అక్టోబరు 15

పాకిస్తాన్ నిరంతరముగా సైన్యంలోకి రిక్రూట్ చేస్తూ పోరాట శిక్షణ ఇస్తుండటమువల్ల భారత దేశము హెచ్చరిక చేసింది. తిరిగి కాశ్మీరులోకి సాయుధ దుండగుల పాకిస్తాన్ పంపితే భారత దేశము. సహించబోదని పాకిస్తాన్ ప్రస్తుత సన్నాహాలు యుద్ధవిరమణ ఒప్పందానికి పూర్తిగా విరుద్ధమని దీనిని దురాక్రమణ చర్యగా పరిగణించవలసి ఉంటుందని సమితి కార్యదర్శికి అందచేసిన లేఖలో భారత ప్రభుత్వము ఫిర్యాదు చేసింది.

సమితిలోని భారత స్థిర ప్రతినిధి జి పార్థసారథి అందచేసిన ఈలేఖలో పరిస్థితులు తీవ్రమవుతూ వస్తే భారత దేశము స్వీయరక్షణకై తగు చర్యల తీసుకొనగలదని స్పష్టము చేసింది. పాకిస్తాన్ అనుమతి ప్రాంతములో అసంఖ్యాకముగా రిక్రూట్ చేసి శాశ్వతిక సైనిక శిక్షణ ఇవ్వడము జరుగుతున్నదని కొత్తగా కాశ్మీరులోనికి సాయుధుల పంపడానికి జరిగే ఈ ప్రయత్నము సహింపబడదని వాయవ్య రాష్ట్రముల నుండి కొండజాతి వారిని తీసుకొని వచ్చి పాకిస్తాన్ సైనిక శిక్షణ ఇచ్చి కాశ్మీరుపై పురికొల్పుచూస్తున్నదని గూడా ఈలేఖలో తెలుపబడినది. కాశ్మీర్‌పై సాయుధ చొరబాటుదార్ల చర్యలు ఉద్ధృతమయ్యే సూచనలు కాన్పిస్తున్నాయని గూడా వివరింపబడినది.

ఇగ్తాపురీ-భూస్వాల్ రైలుమార్గవిద్యుదీకరణ

1967కు పూరి కాగలదని ప్రకటన

బొంబాయి, అక్టో 15

మధ్య రైల్వేకు చెందిన ఇగ్తాపురీ-భూస్వాల్ మార్గంలోని 91 మైళ్ళ రైలుమార్గాన్ని విద్యుచ్ఛక్తి ఇంజన్లతో రైళ్ళు నడచుటకు అనుకూలంగా రూపొందిస్తున్నారు. ఈకార్యక్రమము 1967 మార్చి మాసానికి పూర్తవుతుందనీ, 18.18 కోట్ల రూపాయలు ఖర్చవుతుందనీ అంచనా వేస్తున్నారు.

హార్బర్ ప్రధానశాఖలో భూస్వాల్, ఇటార్సీల మధ్యనున్న 187 మైళ్ళ రైలుమార్గాన్ని కూడా విద్యుద్దీకరణ చేస్తామని మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ రతన్‌లాల్ ప్రకటించారు.

దేశ రక్షణనిధికి ఐదులక్షల రూపాయలు

బొరంగాబాద్, అక్టో 15

అక్టోబరు 18న భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇన్పుటికి వలివచ్చు, వారికి లక్షల రూపాయల రక్షణనిధిని సమర్పించాలని జిల్లా రక్షణ సమితి నిశ్చయించింది.

పాకిస్తాన్ యుద్ధ సన్నాహాలు దీర్ఘకాలం కిందనే ప్రారంభం

అమెరికా సైనిక పరిశీలకుని ధృవీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 15

పాకిస్తాన్ భారతదేశంపైకి యుద్ధ సన్నాహాలను ఏప్రిల్ నెలకు ముందే ప్రారంభించిందని చెప్పటానికి మరికొంత సాక్ష్యం లభించింది. అమెరికా వైమానికదళానికి చెందిన లెఫ్టినెంట్ కర్నల్ థెర్నాల్డ్ యీ అండర్‌సన్ అమెరికాలోని "టైమ్" వారపత్రిక అక్టోబరు 1వ తేదీ సంచికలో ప్రచురితమైన లేఖలో ఇలా అన్నారు....."ఏప్రిల్ నెలలో నేను పాకిస్తాన్ నుంచి తిరిగి వచ్చాను. పాకిస్తాన్ సాయుధ పోరాటాన్ని ప్రారంభించబోతోందని మనందరికీ తెలుసు. భూయుద్ధానికి ఉపయోగించే శకటపోహగినంతకూ పాకిస్తాన్ రంగులు చేయిస్తోంది. తన విమానాలను పోరాటానికి సిద్ధముచేస్తున్నది".

భుట్టో ప్రసంగం

పాక్ విదేశాంగ మంత్రి భుట్టో భద్రతామండలిలో చేసిన ప్రసంగముపై కెనడాలోని యునివెర్శిటీ ప్రెస్ అనే పత్రిక న్యూయార్క్ విలేఖరి రిచర్డు పాల్ పెప్టెంబరు 24వ తమ పత్రికకు ఒక వ్యాఖ్యానంపుతూ "బుధవారము నాడు భుట్టో చేసిన ప్రసంగము చూస్తే ఆయన ఇంతదూరము రావడముకంటే స్వదేశంలోనే కూర్చుంటే తమదేశానికి ఎంతో సేవ చేసివుండేవాడు. ఎదుటి వారిని నమ్మించాలన్న ఉద్దేశ్యముతో మధ్యమధ్యలో కాలు పెడుతూ ఆయన చేసిన దురుసుప్రసంగం హిట్లర్ ప్రసంగాన్ని మైమరిపిస్తోంది. ఒక బాగరిక దేశము యొక్క ప్రతినిధి తన పొరుగు దేశముపై యీ విధంగా విరుచుకుపడడము ఒక భుట్టోకే చెల్లింది. ఒకవంక లోకాలు పెడుతూ వేరొకవంక దుర్భాషలాడడం వల్ల ప్రయోజనము లేదు.

భుట్టో కాశ్మీర్‌పై సంప్రదింపులకు నిరాకరణ

పాకిస్తాన్ తన సైన్యాన్ని చొరబాటుదార్లను ఉపసంహరించాలని స్వర్ణసింగ్

న్యూయార్క్, అక్టోబరు 15

కాశ్మీర్ సమస్యపై తమ సమక్షంలో ఇండియా పాకిస్తాన్ ప్రతినిధులు ముఖాముఖి సంప్రదింపులో పాలన్న భద్రతామండలి యొక్క ఈ మాసము అధ్యక్షులు ఉరుగ్వే ప్రతినిధి ప్రతిపాదనను భారత ప్రభుత్వం నిరాకరించింది.

ఈ మాసం భద్రతా మండలికి అధ్యక్షత వహిస్తున్న ఉరుగ్వే ప్రతినిధి పీరు హెక్టర్ పాయ్‌సెరిస్. ఈతను గత బుధవారం భారతవిదేశాంగమంత్రి స్వర్ణసింగ్ పాక్ విదేశాంగ మంత్రి భుట్టోను విందుకు ఆహ్వానించగా స్వర్ణసింగ్ ఈ ఆహ్వానాన్ని నిరాకరించారు. పాకిస్తాన్ కాశ్మీర్ నుండి తన సైన్యాలను సాయుధ పాకిస్తాన్‌ను పూర్తిగా ఉపసంహరించినపే కాము ఎట్టి సంప్రదింపులనయినా పాకిస్తాన్ ప్రతినిధితో జరుపవలివుంటుందని శ్రీ స్వర్ణసింగ్ స్పష్టము చేశారు. పాకిస్తాన్ తిరిగి కాశ్మీర్‌లోకి సాయుధులను పంపే దుశ్చర్యలకు ఉద్యమించబోమని హామీఇవ్వాలని గూడా కోరారు.

పాకిస్తాన్ ప్రచారానికి షేక్ అబ్దుల్లా కుమారుని వినియోగం

ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ పాట్లు

ఐక్యరాజ్యసమితి, అక్టో 15

ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ ప్రతినిధివర్గము, షేక్ అబ్దుల్లా కుమారుడు తారిఖ్ అబ్దుల్లాను తమ ప్రచారానికి వాడుకోయత్నించారు. తారిఖు అబ్దుల్లాను ఐక్యరాజ్య ప్రతినిధుల గోష్ఠిలో కూర్చుండ బెట్టారు. కాని అతని సమాధానాలు తమకు తలవంపులు తెచ్చేట్లు ఉండటముచేత, తారిఖుకు బదులు, పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకులే ప్రసంగించారు.

భద్రతా సమితి సెప్టెంబరు 20 వ తేదీన తీర్మానము కాశ్మీరు ప్రజలకు వర్తించదనీ, స్వయము నిర్ణయహక్కు సాధనకు పోరాడుటకూ, కాల్పుల విరమణ రేఖను అతిక్రమి చుటకూ కాశ్మీరు ప్రజలకు అధికారమున్నదని తారిఖు అబ్దుల్లా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

అన్నిరోడ్లు గోషామహల్ వైపే

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

నేడు, రేపు 3 ఆటలు:

3-00, 6-15, 9-30 గం.



* సర్కస్ రంగంలో నూతన అంశములచూచి ఆనందించండి.
* మళ్ళీ మళ్ళీ చూచుటకు ఉద్రిక్తులచేయు అత్యద్భుతాతన ప్రదర్శనలు గలవు.

ప్రవేశరుసుము:

బాక్స్ (సింగిల్)	రు: 3-00	బాక్స్	రు. 1-50
మొదటి తరగతి	2-00	మొదటి తరగతి	1-00
రెండవ తరగతి	1-25	రెండవ తరగతి	0-80
గ్యాలరీ	0-70	గ్యాలరీ	0-40

సర్కస్ ఆవరణలో (గ్యాలరీ మినహా) అన్ని తరగతులకు ఉ॥ 8-00 నుండి 11-30 వరకు అడ్వాన్సు బుకింగ్

ఫోన్ నెం. 46005

ప్రచార దుర్బిణీలైట్ 40 మైళ్ళ వరధిలో ప్రతిరోజు రాత్రి 8-00 నుండి 8-30 కు వెలుగునిచ్చును.
అది గోషామహల్ గేట్ ఓరియంట్ సర్కస్ నుండి వచ్చునని గమనించండి

(A. A.)

ది వాన్ దేవిడి వద్ద

17-10-65 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం

బొంబాయి తయారీ ఫర్నిచర్ అలంకరణ వస్తువులు కార్పెట్ అండ్ కాశ్మీ పాతలు మరియు అలమరాలు క్యాబినెట్స్ మేపిల్ సైడ్‌బోర్డ్స్, సోఫాసెట్టీలు, విడ్డి టేబుల్స్, షోకేస్ అలమరీలు, అలంకరణ వస్తువులు డ్యూరీలు, తివాచీలు, కార్పెట్ అండ్ కాస్ పాతలు, అనేక రకముల ఉపయోగాత్మకమైన వస్తువులు రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ జింక్ షీట్స్, బరన్‌గర్డర్లు విప్పతీయబడిన భవనముల నిర్మాణపు సామగ్రి, 16-10-65 శనివారం ఉ॥ 9-0 నుండి రాత్రి 9-0 గం॥ వరకు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్

ఫోన్: 44111.



జెత్సర్ వ్యవసాయ క్షేత్రం

(మా విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టో 13

రాజస్థాను యెడారిలో వున్న ప్పటికి సూరత్‌గఢ్ నుంచి జత్సరుకు ప్రయాణం ఎంతో సేపు పట్టదు. ఇటీవలివరకూ జెత్సర్‌ను గురించి ఎక్కువమందికి తెలియదు. ఈ విషయములో సూరత్‌గఢ్ కూడా అంతే. కాని నేడు భారత వ్యవసాయరంగంలో ఈ రెండు ప్రదేశాలూ ఒకముఖ్యమయిన స్థానాన్ని ఆక్రమించుతున్నాయి. సూరత్‌మండ్ యంత్ర వ్యవసాయ క్షేత్రం సాధించిన విజయాలు అందరికీ బాగా తెలిసినవే.

30 వేల ఎకరాలలో నెలకొల్పబడిన జెత్సర్ వ్యవసాయక్షేత్రం; సూరత్‌గఢ్ క్షేత్రంకంటె ఆధునికమయినదే అయినప్పటికీ సూరత్‌గఢ్ క్షేత్రం విజయవంతం కాకపోతే ఇది వచ్చేది కాదు.

సూరత్‌గఢ్ వ్యవసాయ క్షేత్రం విజయవంతం కావడంతో, అలాంటివే మరికొన్ని యంత్రవ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

సూరత్‌గడ్ క్షేత్రానికి చేసినట్లే జెత్సర్ క్షేత్రానికి కూడా సోవియట్ యూనియన్ సహాయం చేయడానికి అంగీకరించింది. అందుకు కావలసిన యంత్రాలను సప్లయిచేసే విషయము భారత, సోవియట్ ప్రభుత్వాలమధ్య 1964 మార్చి 7వ తేదీన ఒక ఒప్పందం కుదుర్చుకొనబడింది. ఆ సందర్భములో ప్రసంగిస్తూ భారతదేశంలో సోవియట్ రాయబారిగా వున్న ఐ.ఎ. బెనిడిక్టోవ్ ఇలా అన్నారు: జెత్సర్ వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పే విషయం యి జరిగిన ఈ ఒడంబడిక సూరత్‌గఢ్ క్షేత్రం సాధించిన విజయాన్ని గుర్తించడమే అవుతుంది.

ఆధునిక యంత్రాలు

మూడవ పంచవర్ష ప్రణాళికలో జెత్సర్ వ్యవసాయ క్షేత్రానికి 15కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. ఈ క్షేత్రానికి కావలసిన భూమి రాజస్థాన్ ప్రభుత్వం నుంచి తీసుకొనబడింది. దానికి కావలసిన నీటిని రాజస్థాను కాలువనే సప్లయి చేస్తుంది. సోవియట్ వ్యవసాయక యంత్రాలలో ఆధునికమైన యంత్రాలు యీ క్షేత్రానికి వచ్చాయి. వాటిలో 58 ఆశ్వికశక్తిగలిగి హైడ్రాలికు మౌంటింగు ఏర్పాట్లున్న డి. టి.-54-ఎ-ఎస్, 4 ట్రాక్టర్లు సి-100 కాలపు ట్రాక్టర్లు ధాన్యాలను పోగుచేసే సి.కె.4, సి.కె.ఎస్ పి-4, వగైరా స్వయంచోదిత యంత్రాలూ, మొదలైనవి పేర్కొనతగినవి. ఈ యంత్రాలను నడపడంలోనూ, మరమ్మత్తులు చేసుకోడంలోనూ భారతీయ సాంకేతిక నిపుణులకు తర్ఫీదు ఇవ్వడానికి సోవియట్ ప్రభుత్వం అప్పుడే ఏర్పాట్లు చేసింది. ఈ యంత్రాల పిడిభాగాలు ఇప్పటికేచాలా ఇక్కడికి చేర్చబడ్డాయి.

1964 మే 3వ తేదీన సోవియట్ యంత్రాలు వచ్చినప్పటినుంచీ, యీ యెడారిని పంట భూమిగా మార్చే పని ప్రారంభమయింది. రూపాయలలో చెల్లించే సద్ధతిని సప్లయి చేయబడిన బ్రహ్మాండమైన ఆ సోవియట్ యంత్రాలు వచ్చీ రావడంతోనే జెత్సరులోని బీడు భూములను దున్నడం ప్రారంభించాయి. ఆ ప్రదేశమంతా సోవియటు ట్రాక్టర్ల శబ్దంతో మారుమ్రోగుతోంది. సూరత్‌గఢ్‌తో పోల్చి చూస్తే జెత్సరులో వచ్చే గాలి దుమారాలు చాలా తీవ్రమయినవి. ఒకసారి గాలిదుమారం రేగిందంటే అది సమసిపోయేసరికి ఇసుకమేటలు ఏర్పడతాయి. అయినప్పటికీ లెక్కచేయక, భారత సాంకేతిక నిపుణులూ, ఇంజనీర్లూ, సోవియటు నిపుణులూ కలిసి ఆ యెడారిని పంట భూమ్‌గా మార్చడంకోసం, పట్టుదలతోనూ, ఆత్మ విశ్వాసంతోనూ, ఆశాభావంతోనూ పనిచేస్తున్నారు ఇప్పటికేవారక్కడ పత్తి, వేరుసెనగ, మినుము వగైరా పంటలను వేశారు. క్రిందటేడు పంట సంతృప్తికరంగానే వుంది.

నిర్వాహక సౌకర్యంకోసం ఆ 30వేల ఎకరాల క్షేత్రమూ, 5 బ్లాకులుగా విభజింపబడింది. ప్రతి బ్లాకు ఒక అనుభవజ్ఞుడైన అసిస్టెంటు అధ్వర్యం క్రింద వుంచబడింది. ఈ వాడక్కడ పని చేసే కార్మికులు ఒకరికంటె ఒకరు ఎక్కువ బాగా పనిచేయాలని పోటీ పడుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తిలో కొత్తప్రమాణాలను నెలకొల్పాలని, పరులను త్వరగా నెరవేర్చాలని పట్టుదల జెత్సరులో మనకు స్పష్టంగా కనిపిస్తుంది. సూరత్‌గఢ్ వ్యవసాయ క్షేత్రపు జనరల్ మేనేజరు జెత్సరు క్షేత్రానికికూడా జనరల్ మేనేజరుగా వున్నారు. 600 మంది సిబ్బందేగాక చాలా మంది కార్మికులు కూడా అక్కడ పనిచేస్తున్నారు. యంత్రాలను ఉపయోగించడంలోనూ, నాటికి మరమ్మత్తులు చేసుకోడంలోనూ భారతీయ సాంకేతిక నిపుణులకు ఇంజనీర్లకు, కార్మికులకు తర్ఫీదు ఇవ్వడానికని కొంతమంది సోవియట్ నిపుణులు వచ్చారు. కాని నేడావనులన్నీ భారతీయ సిబ్బందే చేసుకుంటోంది.

ఈ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తే మనకు ఒకనమ్మకం ఏర్పడుతుంది. అదేమంటే భారత వ్యవసాయము అభివృద్ధిచెందాలంటే అది యాంత్రికీకృతం కావాలి. సూరత్‌గఢ్ జెత్సర్ క్షేత్రాలలోని పంట చేలనుచూస్తే భారత దేశం త్వరలోనే ఆహారంలో స్వయం సమృద్ధిని సాధిస్తుందని తోస్తుంది స్వర్గీయ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కూడ, సూరత్‌గఢ్ క్షేత్రాన్ని సందర్శించినప్పుడు అలాగే భావించారు. ఇలాంటి వ్యవసాయ క్షేత్రాలు ఒక వంద మన కుంటే మన ఆహార సమస్య పరిష్కారమవుతుంది.

దత్తప్పగూడెంలో వడ్డివ్యాపారస్తుల దౌర్జన్యము

(గోలకొండపత్రిక విలేఖరి)

రామన్నపేట, అక్టో 15

తాలూకా రామన్నపేట దత్తప్పగూడెం గ్రామంలో ముత్కూరు చెన్నయ్య అను పాహుకారు కొంతమంది ప్రజలకు అప్పులిస్తూ వారిపై అనేక నిర్బంధములద్వారా దౌర్జన్యముతో అప్పులు వసూలుచేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది ముత్కూరు చెన్నయ్య అను వ్యక్తి పేర పాకీపత్రం వ్రాసుకొని 16, 17 సంవత్సరాల క్రిందట ఉన్నట్లు పత్రమును చూపుచు చెన్నయ్యను ఒకరోజునిర్బంధించి ఎండలో నిలబెట్టి ఎటూకదలకుండా ఇచ్చట వక్తుల పైరాడించి నానా బూతు మాటలతో అవమాన పరిచి వారు ఇట్టిఇబ్బందులు పెట్టుచున్న పాహుకారుపై గ్రామ పోలీసు పటేలుగాని పంచాయతీబోర్డు వారుగాని పట్టించుకోకపోవడమువలన పేద ప్రజలలో భయాందోళనలు చెలరేగినవి. ముత్కూరు చెన్నయ్య స్వయముగా వచ్చి విలేఖరికి ఈవిషయం చెల్లడించాడు.

వడ్డివ్యాపారులు గ్రామాలలోఉన్న పేద ప్రజానీకానికి అప్పులిచ్చి ఎక్కువ వడ్డీలు తీసుకొంటున్నారు. ఈ వడ్డీ వ్యాపారస్తులు అప్పులు వసూలుచేయడములో కాకిదార్లవల్ల దౌర్జన్యపూరితంగా ప్రవర్తించడము న్యాయ సమ్మతము కాదు. పోలీసు శాఖాధికారులు ఈ వడ్డీ వ్యాపారస్తుల చర్యలను గమనించి ప్రజలకు తోడ్పడవలసిందని గ్రామప్రజలు కోరుతున్నారు.

చైనాను అదుపులో ఉంచుటకు ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం

జనరల్ అసెంబ్లీలో సింగపూర్ ప్రతినిధి అబూ బేకర్ సూచన

ఐక్యరాజ్యసమితి, అక్టో 15

ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రతినిధిగా పీకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని సింగపూరు ప్రతినిధి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ సూచించారు. చైయువాన్ చైనాతోడేర దలచకపోతే చానిని మరొక దేశముగా పరిగణించి సమితిలో సభ్యత్వమీయవచ్చని కూడా వీరు ప్రత్యామ్నాయ ప్రతిపాదన చేశారు.

తాము ఐక్యరాజ్యసమితిలో సభ్యురాలు కాకపోతే చైనా తన ఇచ్ఛ వచ్చిన రీతిని ప్రకటనలు చేస్తున్నదని కూడా సింగపూరు ప్రతినిధి అబూ బేకర్ అన్నారు.

చైనా పాల్గొనకుండా జరిగే నిరాయుధీకరణ సమావేశాలు ఎట్టి ఫలితాలనూ సాధించలేవని కూడా వీరు స్పష్టంచేశారు. చైనాను సమితిలో చేర్చుకుంటే ప్రపంచ ఉద్రిక్తత కొంత తగ్గవచ్చని కూడా వీరన్నారు.

చైనా, ఇండొనీషియా, పాకిస్తానులు ఒక కూటమిగా ఏర్పడే అవకాశము వున్నదనీ, ఇదే జరిగితే, ఆసియా దేశాలకు చైనా వల్ల ప్రమాదము ఏర్పడుతుందనీ వీరు వివరించారు.

తక్కువ మందుతో సూక్ష్మజీవులను చంపే మార్గం

భారతీయ బ్రిటిష్ వైద్యుల సమష్టి పరిశోధనా ఫలితం

లండన్, అక్టోబర్ 15

ఇపుడు వాడు న్న మందులో 50 వ వంతునే వాడి సూక్ష్మజీవులనుచంపే విప్లవాత్మక విధానాన్ని లండన్‌లో నిన్న రాత్రి ప్రకటించారు

అమెరికాలో శిక్షణ పొందిన భారతీయుడు, డా॥ రాజా శ్రీ వాత్సవా, బ్రిటిష్ దేశస్తులు డా॥ థామస్ లు లండన్‌లోని ఒక వైద్య కేంద్రంలో వాలుగు సంవత్సరాల పరిశోధనచేసి ఈ నూతన విధానాన్నిరూపొందించారు.

ఇది పూర్తిగా నూతన పద్ధతేనని డా॥ శ్రీవాత్సవా ప్రకటించారు. సూక్ష్మజీవులను ఎపుడు జయించడంగా చంపవీలవుతుందో వీరుకనుగొన్నారు.

సూక్ష్మజీవులుకూడా మానవులవలె, జనితవంతులూ, వృద్ధాప్యంలోనూ, రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అపుడు వీటికి రోగాలు సులభంగా సంక్రమిస్తాయి. వీటివంశోత్పత్తి జరిగేటపుడే మందువేస్తే, నూరింట తొంబది వంతుల వరకూ చనిపోతాయనీ, మందు కూడా తక్కువ మొతాదులో వాడితే చాలు నని వీరు కనుగొన్నారు.

మిడిల్‌సెక్స్ వైద్యశాలలో ఈ పరిశోధనను పలుమార్లు చేసి చూశామనీ, తమ పరిశోధనల ఫలితాన్ని శంకించ పనిలేదని వీరు ప్రకటించారు,

యు. పి.లో వినోబాకు 60 గ్రామదానాల సమర్పణ

హైదరాబాద్, అక్టో 15

ఉత్తర ప్రదేశ్‌లో వినోబా సెప్టెంబరి 8వ తేదీనుండి 10 వ తేదివరకు పర్యటన చేశారు. 8 రోజులు సాగిన వారి ఆయాత్రాసందర్భంలో అలహాబాదులో 16 మీర్జాపూరులో 39 వారణాసిలో 2 గ్రామదానాలు లభించగా అవి వినోబాకు సమర్పించబడ్డాయి ఇవిగాక మురాదాబాదులో 8 ఎట్టాలో 1 గ్రామాలు దానముగా లభించాయి అవికూడా వినోబాజీకి సమర్పించబడ్డాయి. ఈవిధంగా మొత్తం 60 గ్రామదానాలు వినోబాకు అందజేయబడ్డాయి, వారియాత్రాసందర్భములో 2,200 రూపాయల విలువగల సర్వోదయ సాహిత్యం అమ్మకం అయినట్లు కూడా తెలుస్తూ వుంది.

ఇనుము ఖనిజం ఉత్పత్తి

జులైలో 1769 వేల టన్నులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15

ఈయేడు జులై నెలలో దేశంలో 1,769,000 టన్నుల ఇనుము ఖనిజము ఉత్పత్తి అయినట్లు, భారత గనులశాఖ అందించిన వివరాలనుబట్టి తెలుస్తున్నది.

జనవరి నుంచి జులైవరకు, దీంతో కలిపి, మొత్తం 18,179,000 టన్నులు ఉత్పత్తి అయింది. క్రిందటేడు ఇదే కాలంలో ఉత్పత్తి అయిన దానికన్న ఇది నూటికి 13 వంతులు అధికం.

ఈ జులై నెలలో అన్ని రాష్ట్రాలలోకీ ఒరిస్సాలో ఉత్పత్తి అధికంగా వుంది. ఈ రాష్ట్రంలో 806,000 టన్నులు ఉత్పత్తి అయింది. గోవా, దీనికు మైసూర్, మధ్య ప్రదేశ్‌కు వరుసగా ఆ తర్వాత స్థానాలు లభిస్తాయి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఈమూడు రాష్ట్రాలలోనూ కలిసి మొత్తం 24,000 టన్నులు ఇనుముఖనిజం ఉత్పత్తి అయింది.

ఆసియా, ఆఫ్రికా దేశాలలో పరిశ్రమల స్థాపన

భారత-యుగోస్లావియా సంయుక్త సాంకేతిక బృంద పరిశీలనలు

బెల్‌గ్రేడు, అక్టో 15

ఆఫ్రికా, ఆసియా దేశాలలో అరు పరిశ్రమలను భారత, యుగోస్లావియాల సంయుక్త సహకారంతో ఏర్పరచటానికిగల అవకాశాలను భారత-యుగోస్లావుసాంకేతిక నిపుణులబృందం పరిశీలిస్తున్నది. వస్త్రాలమిల్లులు, చిన్న తరహా ఇంజినీరింగు సామానులను ఉత్పత్తిచేసే పరిశ్రమలూ, ప్రజానిత్య జీవితావసర వస్తువులను తయారుచేసే పరిశ్రమలనూ ఏర్పరచుటకుగల అవకాశాలు ఈ సంయుక్త బృందము విచారించి రిపోర్టులను తయారు చేస్తున్నది

ఈపరిశ్రమలను కావాలని కోరుకొనే దేశాల అవసరాలకు అనుకూలముగా ఆయా పరిశ్రమ రిపోర్టులను వీరు తయారు చేసారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర ఆర్థిక సహాయం

అర్థించాలని గుంటూరుజిల్లా పార్టీలవారి విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 15

ప్రస్తుత జాతీయ విషమపరిస్థితి కెదుర్కొనుటకై అధికాహారోత్పత్తితో పాటు నాగార్జునసాగర్ జలాశార్థ ప్రాజెక్టు నిర్వహణకు కేంద్రప్రభుత్వము తగు ఆర్థిక సహాయమును ఇచ్చునట్లుగా రాష్ట్రప్రభుత్వము ఒత్తిడి చేయాలని కొన్యూమ్యాన్ పార్టీ యన్. రామచంద్రారెడ్డి ప్రభుత్వ పరిషత్తు వారిచే ఏర్పాటుచేయబడ్డ అన్నిపార్టీల సంఘ మొకటి ఆహారశాఖామంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డికి ఒక విజ్ఞాపన పత్రమును సమర్పించారు.

పై సంఘసభ్యులు గుంటూరుజిల్లా పరిషత్తు చైర్మన్ యన్. నాగేశ్వరరావు యం.యల్.ఎ. వావిలాల గోపాలకృష్ణయ్య యం యల్.ఎ యం. వెంకటరావు గుంటూరు డి.సి.సి అధ్యక్షుడు నారపరెడ్డి యం.యల్, సి.వి సత్యనారాయణ గారులు వీరు ఆహారశాఖామంత్రిని కలిసినప్పుడు వారి గుంటూరుజిల్లా పర్యటనలో ఎరువుల కొరత నేత్యవసరమైన వరులలోను ఇంకా ఇతర విషయములలోను రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారికి విశదీకరించినట్లు తెలుస్తున్నది

ఈ కమిటీ వారు సమర్పించిన విజ్ఞాపనలలో ముఖ్యమైనవి కొన్ని:- ఒక్కొక్క రైతుకు అతనిభూమిలపై పైన్నొక దానిని మంజూరుచేయుట సకాలములో ఎరువులు సప్లైయుట రైతులనందలకు న్యాయమైన ధరలు విధించుట భూములు లేనివారికి ఇంకొకరు భూములను మంజూరు చేయుట గ్రామీణ స్వచ్ఛంద సేవాదళములను పునర్వ్యవస్థీకరించుట 1966 లోపుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీళ్ళనీరు విడుదల చేయుట ఆహార పదార్థములు కొరతగా నుండు ప్రదేశములలో దౌకధాన్యపు తిపోలను పర్పాటు చేయుట నీళ్ళనీటి సరఫరాలో జాప్యము లేకుండా చుచుట

తబలా వాద్య నిపుణుడు శ్రీ చతుర్లాల్ మృతి

కొత్తఢిల్లీ, అక్టోబరు 15

ప్రఖ్యాత తబలావాద్య నిపుణుడు శ్రీ చతుర్లాల్ నిన్న మరణించారు. వీరివయస్సు 4 సంవత్సరాలు. వీరు కొద్ది కాలముగా అనారోగ్యముగా ఉన్నారు.

6 వ సంయుక్త వారం

విజయా వారి

సి.ఐ.డి

దర్శకత్వం: నాగిరెడ్డి చక్రపాణి

(తెలుగు)

కా॥ ఎన్. టి. రామారావు జమున, గుమ్మడి, రమణారెడ్డి, హేమలత మిక్కిలినేని, మీనాకుమారి.

సాగర్

హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్యారడైజ్

సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30

మార్కండేయ రమేష్

వరంగల్ నిజామాబాద్

నాగేశ్వర్ - కొత్తగూడెం

—విజయ రిలీజ్

నేటి రాత్రి

నయనానందకరమైన ప్యారిస్‌లోని వింత దృశ్యాల చూచి ఆనందించండి

ఎన్నడూ చూచియుండని వెన్నెలలోని ప్రణయ సన్నివేశాలు

నైట్ క్లబ్ వినోదాలు తిలకించండి

ప్యారిస్ షాంపేన్

(ఈస్టుమన్ కలర్ సెక్సీరమా)

(పదోజనులకు మాత్రమే)

ప్యాలెస్- హైదరాబాద్

నేడు, రేపు 3 ఆటలు:

12-30, 3-30, 6-30, 9-30

—ప్రిమియర్ ఫిలిం ఎక్స్ఛేంజి

(మద్రాస్-2) విడుదల

23 వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్: వీరాభిమన్యు

కా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన.

ప్రభాత్ హైదరాబాద్ శ్రీసాయి బోలారం

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-15

అక్టోబర్ 16, 17 తేదీలు ఉ॥ 11-00 గం.

ప్రత్యేక ఆటలు: మ్యాట్నీలో ప్రథమ వర్యాయం

* దేవదాస్ * (తెలుగు)

కా: నాగేశ్వరరావు, సావిత్రి.

ఆషాటాకీస్

కాలిబండ, ఫోన్: 44809

నేటి రాత్రి నేటి రాత్రి

రాజశ్రీ ప్రొడక్షన్స్:

శభాష్ రాముడు

(కొత్త ప్రింటు) (తెలుగు)

కా: ఎన్. టి. రామారావు, దేవిక, అర్. నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ.

దర్శకత్వం: సి. ఎస్. రావు

సంగీతం: ఘంటసాల

మనోహర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-50, 6-00, 9-30

10 వ సంయుక్త వారం

గోకుల్ ఆర్టు థియేటర్స్:

విశాల హృదయాలు

(తెలుగు)

కా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, జాగయ్య.

నిర్మాత: డి. కృష్ణమూర్తి

దర్శకత్వం: బి. ఎస్. నారాయణ

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 5-45 9-15

-ఈస్టిండియా రిలీజ్

నేడే చూడండి

ఆటలు 2-30 6-00, 9-15

మరియు శ్రీనివాస్ థియేటర్

నేడే చూడండి: నేడే చూడండి:

రాజలక్ష్మి ప్రొడక్షన్స్: బందిపోటు

నిర్మాత: సుందర్‌లాల్ నహాతాముండి

కా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, గుమ్మడి, రాజనాల, రేలంగి, గిరిజ, ఇ. వి. సరోజ.

తాజ్‌మహల్ - మల్లేపల్లి, హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6 00, 9-30

నేడు, రేపు ఉ॥ 11-30కు ఆట:

"ఝూల"

కా: సునిల్‌దత్, వైజయంతిమాల.

ఎక్జిబిటర్: ఎం. వెంకటేశ్వరప్రసాద్

నేడే చూడండి నేడే చూడండి

హమారా ఘర్

నిర్మాత, దర్శకుడు: కె. ఎ. అబ్బాస్

రచన: కిషన్‌చంద్ర, కె. ఎ. అబ్బాస్

పాటలు: సర్దార్ జాఫ్రి

దిల్‌షాద్ - హైదరాబాద్ అలంకార్ - సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

"ప్రాచీన సంస్కృతి భారతీయ చరిత్రతో 2 కలర్ రీల్స్‌గల భారత్ కథ"

హైద్రాబాద్ జిల్లా పరిషత్తు టెండర్ ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకుగాను హైద్రాబాద్ జిల్లా పరిషత్తులో నమోదుకాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండి నియమిత ఫారములో 29-10-65 వ తేది మధ్యాహ్నము 3-00 గం॥ వరకు సీలు చేయబడిన టెండర్లు తీసుకొనబడి అదేదినము మధ్యాహ్నము 3-30 గం॥ లకు హైద్రాబాద్ జిల్లాపరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే గాని, ఆతనిచే నియమింపబడిన వారిచే గాని తెరువబడును.

టెండరుఫారములు ఆఫీసు పనిచేయు వేళలలో 26-10-65 నుంచి 28-10-65 తేది వరకు కావలసిన పనికి సంబంధించిన ఫారములపై బ్యాంకులో అమకట్టి, చలానాతో గూడిన దరఖాస్తు దాఖలా చేసుకొన్నమీదట ఇవ్వబడును. టెండరుఫారము వెల, మరియు దరావత్తు మొత్తము, హైద్రాబాద్ జిల్లాపరిషత్తు పద్దుకు, హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్‌లో గాని, బ్రాంచీలో గాని, జమకట్ట వలెను. టెండరుఫారము వెలపై రూపాయికి 2 పైసల చొప్పున అమ్మకపుపన్ను "XII-ఎ- అమ్మకపుపన్ను" అను రాష్ట్రపద్దుకు జమకట్ట వలెను. ఈ పైకము మరియు టెండరుఫారముల వెల వాపసుచేయబడదు.

టెండర్లు పంపుకొను ప్రతివ్యక్తి ప్రభుత్వమువారికి ఆదాయపుపన్ను బకాయిలేనట్లు అందుకు సంబంధించిన అధికారుల వద్దనుంచి తగువిధమైన "సర్టిఫికేటు" కూడ వారి వారి టెండర్లతో జతపరచి పంపవలయును. నిర్ణీత సమయములలో చేరని టెండర్లు అంగీకరించబడవు.

మిగతా వివరములు ఈ క్రింది సంతకముదారుని కార్యాలయమునుంచి తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	పనివివరములు	టెండర్ ఫారముధర రూ. పై.	సేల్సుటాక్సు రూ. పై.	దరావత్తు మొత్తము రూ. పై.	కాలపరిమితి	కంట్రాక్టు విధము
1	2	3	4	5	6	7
1.	కంకరరోడ్ (మెటల్ రోడ్) పనిచేయుటకు మేడ్చల్ నుండి కానురామ్ గడి వరకు.	6-00	0-12	1500/-	12 నెలలు	టెండర్
2.	,, కానురామ్ గడినుండి దుండిగల్ రోడ్డు వరకు.	6-00	0-12	1500/-	12 నెలలు	,,
3.	,, దుండిగల్ రోడ్డు నుండి గండిమైసమ్మ వరకు.	6-00	0-12	1500/-	12 నెలలు	,,
4.	,, గండిమైసమ్మ నుండి కానుపల్లి వరకు,	6-00	0-12	1500/-	12 నెలలు	,,
5.	,, కానుపల్లి నుండి చందానగర్ వరకు.	6-00	0-12	1500/-	12 నెలలు	,,
6.	,, బహదూర్‌గుడ నుండి వాగారం వరకు.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
7.	,, వాగారం నుండి మన్‌సాన్‌పల్లి వరకు.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
8.	,, మన్‌సాన్‌పల్లి నుండి దుబ్బచర్ల వరకు.	4-00	0-08	1000/-	9 నెలలు	,,
9.	,, దుబ్బచర్ల నుండి కోళ్ళ పడకల్ వరకు.	6-00	0-12	1075/-	9 నెలలు	,,
10.	తిమ్మాపూరు- చిన్నతూపుచారోడ్డులో చిన్నతూపుర వాగువద్ద కాజువే నిర్మాణము.	4-00	0-08	750/-	9 నెలలు	,,
11.	మీర్ఖాన్‌పేట్- కందుకూరు రోడ్డులో మీర్ఖాన్‌పేట్ వాగుమీద కాజువే నిర్మాణము.	4-00	0-08	750/-	9 నెలలు	,,
12.	మట్టిపని (ఫార్మేషన్ వర్కు) సుల్తాన్‌పూర్ నుండి దోమవరకు.	6-00	0-12	1500/-	12 నెలలు	,,
13.	,, పగడియాల్ నుండి నల్కార్‌పేట P. W. D. రోడ్డు వరకు,	6-00	0-12	1500/-	9 నెలలు	,,
14.	,, మల్లెపల్లి నుండి ఖుట్‌సింగాపూర్ వరకు.	6-00	0-12	1500/-	9 నెలలు	,,
15.	,, గుండాల్ నుండి చేవెళ్ల పాహాడ్ రోడ్డు వరకు.	4-00	0-08	1000/-	6 నెలలు	,,
16.	హిమాయత్‌సాగర్- రెడ్డిపల్లిరోడ్డులో రెడ్డిపల్లి వాగువద్ద కాజువే నిర్మాణం.	4-00	0-08	1000/-	9 నెలలు	,,
17.	హిమాయత్‌సాగర్-రెడ్డిపల్లి రోడ్డులో మేడిపల్లి వాగువద్ద కాజువే నిర్మాణం.	6-00	0-12	1250/-	9 నెలలు	,,
18.	మట్టిపని నిర్మాణము - గచ్చిబౌలినుండి కూకట్‌పల్లి వరకు.	4-00	0-08	625/-	6 నెలలు	,,
19.	కంకరరోడ్డు పనిచేయుట - బహదూర్ గూడనుండి గొల్లపల్లి వరకు.	6-00	0-12	1125/-	9 నెలలు	,,
20.	,, చందానగర్ నుండి గోపన్‌పల్లి వరకు.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
21.	,, గోపన్‌పల్లి నుండి ఖానాపూర్ వరకు.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
22.	చందానగర్ నుండి ఖానాపూర్ రోడ్డులోని కాజువేల నిర్మాణము.	4-00	0-08	750/-	9 నెలలు	,,
23.	కంకరరోడ్డు నిర్మాణము- అనంతగిరిపల్లి నుండి శేరిల్లింగంపల్లి రోడ్డులో మొదటి భాగము.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
24.	,, రెండవ భాగము.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
25.	,, మూడవ భాగము,	4-00	0-08	1000/-	9 నెలలు	,,
26.	ధారూర్ నుండి వాగారం రోడ్డులో డోర్నాల్ వద్ద కాజువే నిర్మాణం.	6-00	0-12	1500/-	12 నెలలు	,,
27.	మర్పల్లి నుండి కోటిపల్లి రోడ్డులో ఎన్నారమువద్ద కాజువే నిర్మాణము.	4-00	0-08	1000/-	9 నెలలు	,,
28.	మట్టిపని నిర్మాణము పగడియాల్ నుండి రాస్నమ్ వరకు.	4-00	0-08	1000/-	6 నెలలు	,,
29.	కందన్‌పల్లి వాగువద్ద కాజువే నిర్మాణం.	4-00	0-08	10 0/-	9 నెలలు	,,
30.	చించోలినుండి కరన్‌కోట్ రోడ్డులో తెల్కటూర్ వాగువద్ద కాజువేనిర్మాణం.	4-00	0-08	500/-	6 నెలలు	,,
31.	కంకరరోడ్డు పని నిర్మాణ-కరన్‌కోట్ నుండి తెల్కటూర్ వరకు.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
32.	,, తెల్కటూర్ నుండిచించోలివరకు.	6-00	0-12	1250/-	10 నెలలు	,,
33.	,, తాండూరునుండి ఖానాపూర్ వరకు మొదటిభాగము.	4-00	0-08	1000/-	9 నెలలు	,,
34.	,, తాండూరునుండి ఖానాపూర్ వరకు రెండవ భాగము.	4-00	0-08	1000/-	9 నెలలు	,,

(సి. సుధాకర్ రావు)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
జిల్లా పరిషత్, హైద్రాబాద్ జిల్లా.

Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkondaprinting Press Hyderabad (A. P.)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రదర్శించుచున్న ప్రభాత్ సర్కస్‌కు ముఖ్య అతిథులుగా ఆహ్వానించబడిన ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్, మరియు పంచాయత్‌రాజ్ మంత్రి డాక్టర్: యం. యన్. లక్ష్మీనరసయ్య మరియు ప్రభాత్‌సర్కస్ ప్రొపయిటర్ శ్రీ దేవదాస్ మరియు మేనేజరు నరేంద్రనాథ్ లను పై చిత్రంలో చూడవచ్చును.

భారత ప్రధానికి శ్రీ శీలం సిద్దారెడ్డి ప్రశంసలు

చొల్లేరులో రక్షణ నిధికి విరాళాలు

(గోలకొండ పత్రిక విశేషము)

చొల్లేరు, అక్టోబరు 15

మన దేశానికి అధునాతన చరిత్ర సృష్టించిన మహావ్యక్తులైన గాంధీ, రాజేంద్రప్రసాద్, నెహ్రూ, పటేలు, ఆజాద్‌ల సాంప్రదాయములో నాయకత్వ లక్షణాలు స్వీకరించి, కష్టాలు రుచి చూచిన ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి దేశానికి ఈవాడు సారథ్యము వహిస్తున్నారని, భువనగిరి పంచాయతీసమితి అధ్యక్షులువర్ణాటు చేసిన చొల్లేరు గ్రామీణ సహకార రైతుల సంఘము బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి వక్కాణించారు. మన దేశ పురోభివృద్ధిని చూచి ఓర్వలేని, పాకిస్తాన్ చేసిన దురాక్రమణ, చైనా బెదరింపులు ప్రస్తుత జాతీయ విపత్కర సందర్భమున, అరోజు కారోజు మన భారత ప్రధాని శ్రీ శాస్త్రి దృఢసంకల్పమును పూని సమర్థవంతముగా నిర్వహిస్తున్నారు. పాకిస్తాన్ నెదుర్కొని అఖండ విజయములను పొందుటతో ప్రపంచదృష్టిలో మన దేశానికి పేరు ప్రతిష్టలు ఉన్నత స్థాయి నందుకున్నాయనీ దేశ ప్రజలు అందరు ప్రధాని విజ్ఞప్తులనుగౌరవించి ఈసంధి సమయములో, సహకార సంఘాలు కర్షకులు గురుతర కార్యశీలతలు నిర్వహిస్తూ, అధికోత్పత్తి, పారిశ్రామిక రథ చక్రాలను శరవేగముతో పురోగమింప జేయవలసి ఉంది.

దేశ రక్షణకూ, దేశపురోగతికే అవసరమైన ఉత్పత్తుల్ని ద్విగుణీకృతంగా మరింతగా పెంచాలి. ఈకార్యత నిర్వహణలో ప్రజలు తమ శక్తియుక్తులన్నీ వినియోగించి, ఎట్టి త్యాగములకైనా సంసిద్ధులుగా ఉండాలని శ్రీ శీలంసిద్దారెడ్డి ఉద్బోధించారు. ఈ సమావేశము నకు నల్లగొండజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

రాయగిరి, భీమనగరము, ముక్తాపురము, చొల్లేరు సహకార సంఘాల వారు ఐ. యన్. టి. యు. సి. మజిరియా కార్మికుల పక్షాన శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి భువనగిరి పంచాయతీసమితి అధ్యక్షులు జాతీయ రక్షణనిధికి రూ. 881 విరాళము ఇచ్చారు. శ్రీ టి. పాపిరెడ్డి, ఎ. పున్నా రెడ్డి, డి. లక్ష్మయ్య తదితరులు ఈ సమావేశములో ప్రసంగించారు. గ్రామ పంచాయతీసమితి చొల్లేరు అధ్యక్షులువందన సమర్పణము చేశారు.

రక్షణ కృషికి గోవా విరాళం

డామన్, అక్టో 15

దేశరక్షణకృషికి విరాళంగా గోవా డామన్, డయ్యూ ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి ఒక విమానాన్ని కొని ఇవ్వ నిశ్చయించారని గోవా ముఖ్యమంత్రి డి పి ఇండోడ్కర్ తెలిపారు. ఈవిమానం కొనడానికి రు. 50 లక్షలు కావాలి- డామన్ ప్రజలు ఈవిమానం నిమిత్తం పదిలక్షలు. 50 లక్షల ఇవ్వ పూనుకున్నారు.

శ్రీనగరు ప్రభుత్వ కార్యాలయాల్లో అగ్నిప్రమాదం

శ్రీనగరు, అక్టో 15

గతరాత్రి పాతసెక్రెటేరియట్ భవనంలోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అగ్నిప్రమాదము సంభవించింది-

అగ్నినిర్వాపక దళం వారు రెండు గంటలుపోరాడి పరిస్థితిని అదుపులోకి కొనివచ్చారు.

అగ్నిప్రమాద కారణాలను దర్యాప్తు చేస్తున్నారు-

యుద్ధరంగంలోని జవాన్లకు సినిమాతారల ప్రదర్శనలు

జమ్మూ, అక్టో 15

బొంబాయికి చెందిన పదముగ్గురు సినిమా తారల బృందం రెండు రోజుల పాటు జమ్మూ, సియాల్‌కోట్ రంగములో పర్యటించారు- వీరు ఈ రంగంలోని జవానుల వినోదార్థం ప్రదర్శనలను కూడా ఇచ్చారు.

ఈ బృందంలో నర్గీస్, మధుమతి, మమ్మీ, సురిల్‌దత్, అన్వరీ హుస్సేన్, మహేంద్రకపూర్, మనోహర్‌దివాన్‌లు కూడా వున్నారు.

వీరి చర్చ నుండి పఠాన్‌కోట్‌కు వెళ్ళారు- అచ్చట కూడా జవాన్‌ల వినోదార్థం ప్రదర్శనలను ఇస్తారు.

తాయ్‌లాండ్‌లో కలతలు పెరుగుతున్న చైనా

న్యూఢిల్లీ, అక్టో 15

తాయ్‌లాండ్‌లో గెరిల్లాయుద్ధము తీవ్రరూపం దాల్చవచ్చని పీకింగ్ రేడియో ఇటీవల ప్రసారం చేసిందనీ, ఆ దేశంలో ఈ కలతలను చైనా తనకు అనుకూలముగా వినియోగించుకోగలదని ఇది సూచిస్తుందనీ, "సౌత్ చైనా మార్నింగ్ పోస్టు" పత్రిక, అక్టోబరు 8 న వ్రాసింది.

తాయ్‌లాండ్‌పై పీకింగ్ దృష్టి నే దీకరిస్తున్నదని సూచించటానికి, ఈయేడు యిప్పటికప్పుడే అనేకవిదర్శనాలు లభించాయని, ఈ పత్రిక తెలిపింది. "ఉగాది పండుగరోజున చైనాముఖ్య పట్టణములో, తాయ్‌లాండ్ పెటియాటిక్ ఫ్రంట్ యేర్పాటుచేయబడింది. తాయ్‌లాండ్ ప్రభుత్వాన్ని కూలదోయడమే ఈ ఫ్రంట్ లక్ష్యం" తాయ్‌లాండ్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే తాయ్‌నాయకులకు చైనానాయకులు విందుచేశారనీ, తాయ్‌లాండ్‌లో విప్లవం లేవదీయడానికి వీరు తయారుచేసిన పథకాలనూ, వీరి బెదిరింపులనూ చైనాలో పత్రికలలో పూర్తిగా వర్ణించటం జరిగిందనీ ఈపత్రిక వ్రాసింది.

నాగరకర్నూలు అతినాద కమ్యూనిస్టుపార్టి సభ్యుల రాజీనామా

హైద్రాబాద్, అక్టోబరు 15

నాగరకర్నూలు తాలూకా అతి కయ్యూనిస్టు పార్టీ సంఘ సభ్యులు శ్రీయుతులు పోచ్. కిషన్, టి. కె. రామస్వామి వారి పార్టీ పదవుల నుండి సభ్యత్వమునుండి విరమించుకొంటూ పాకిస్తాన్ దురాక్రమణ ఎడల ఇతరవిధానముల యెడల వారి పార్టీ వారి దృక్పథము సక్రమంగా లేదని తీవ్రముగా నిరసించారు.

జనవాక్య సేకరణ నినాదం

(2వ పేజీ తరువాయి)

రెండింటినీ కలిపివెయ్యాలా అన్నదే ఇంతవరకు తేలలేదు. అగ్రరాజ్యాల మధ్య ఇందుకు అంగీకారం కుదరలేదు. ఫలితంగా జర్మనీ ఇప్పటికీ రెండుగా విభాజ్యమై ఉన్నది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఈ విభజన ఏర్పాటు శాశ్వతమైన ఏర్పాటు అవుతుందేమో నని అనిపిస్తున్నది. కొరియా విషయంలోనూ వియత్‌నామ్ విషయంలోనూ కూడా సరిగా ఇలాగే జరిగింది.

పాకిస్తాన్ భారతదేశంతో ఎందుకు సంఘర్షణకు దిగిందో అందరికీ తెలుసు. జమ్మూ కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరపవలసిందని యునైటెడ్ భారత దేశాన్ని కోరేలా చెయ్యడానికి ఇందుకోసం యునైటెడ్ నేషన్సు పై ఒత్తిడి తేవడానికి పాకిస్తాన్ భారతదేశంపై దురాక్రమణ జరిపింది కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరిపేందుకుభారతదేశం నిరాకరించడానికి అంతర్జాతీయ న్యాయశాస్త్రం రీత్యా హక్కు ఉన్నది. తమదేశంలో ఒక భాగమైన ఒక ప్రాంతంలో ఇలా జనవాక్య సేకరణ జరగాలనడం భారత దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించడమే కనుక భారత దేశము ఇందుకు అంగీకరించదు. పాకిస్తాన్ దుష్టపన్నాగాలను యునైటెడ్ నేషన్సు వందల అరికట్టలేకపోతే ప్రపంచములో కొన్నిచోట్ల జనవాక్య సేకరణ జరపడానికిపూనుకోవలసివస్తుంది. పాకిస్తాన్ అటులు సాగనిస్తే ప్రపంచంలో విపరీత పరిణామాలు వచ్చే ప్రమాదం ఉన్నది. అమెరికాలో నీగ్రో అల్పసంఖ్యాక వర్గం, అదేవిధంగా సింహళంలో తమిళులు జనవాక్య సేకరణ జరగాలని పట్టుపట్టవచ్చు. ఇటువంటి స్వయంనిర్ణయాధికారం ఇవ్వడమే జరిగితే లెక్కనాన్ చిన్నచిన్న ఖండాలుగా విడిపోతుంది. ఇరాక్ లో కుర్దిష్ అల్పసంఖ్యాకవర్గానికి కూడా ఇటువంటి సౌకర్యంకలిగిస్తే ఇరాక్ లోవిషపరిణామాలుకాకతప్పదు. ఇరాన్, టర్కీల విషయంకూడాఇంతే. యెమెన్‌లో పియాలకూ, సూడాన్‌లో క్రైస్తవులకు, ఆఫ్రికాలో, మొరాకోలో బెర్బరులకూ ఇటువంటి అధికారము ఇస్తే ఆదేశాలు ముక్కలు ముక్కలుగా విడిపోక తప్పదు. ఈసూత్రం పాటిస్తే ఆఫ్రికా రాజ్యాలలో మరింత తీవ్రపరిస్థితి ఎదుర్కోవలసి వస్తుంది.

ప్రపంచ పరిస్థితులు మారాయి. ఈ పరిస్థితులలో జనవాక్య సేకరణ సాధ్యం కాదని తేలిపోయింది. కాశ్మీర్ లో జనవాక్య సేకరణ విధిగా జరప వలసిన అవసరం లేదని భారతదేశం సమితికి స్పష్టం చేసింది. సమితి కూడా ఈ విషయాన్ని స్పెయిన్‌కుసమితిలోసభ్యత్వం ఇచ్చే సందర్భంలో గుర్తించడము జరిగింది.

(ఆకాశవాణి సౌజన్యంతో)

లేబరుపార్టీనుండి రస్సెల్ నిష్క్రమణ

వియత్నాం దురాగతాల యెడల లేబరుపార్టీ అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా

లండన్, అక్టోబర్ 1-

వియత్నాంలో జరుగుతున్న దురాగతాలయెడల బ్రిటిషు లేబరుపార్టీ అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా, ప్రఖ్యాత వేదాంతి బెర్ట్రండ్ రస్సెల్ తమ పార్టీ సభ్యత్వాన్ని త్యజించివేశారు. వీరు 51 సంవత్సరాలుగా ఈపార్టీ సభ్యులుగా ఉన్నారు.

"కార్మిక" వర్గ పార్టీ అని పిలువబడుతున్న లేబరుపార్టీలో సభ్యుడుగా ఉండటం తమకు ఏమాత్రం ఇష్టం లేదని రస్సెల్ లండన్‌లోని మహాత్మా గాంధీ హాలులో ప్రసంగిస్తూ ప్రకటించారు-

(మొదటి పేజీ తరువాయి)

సైనికులు విశేష ధైర్యసాహసాలను ప్రదర్శించి శత్రువుపై విజయం సాధించారని ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ నగరంలో ఆంధ్రప్రదేశ్ పంజాబీ సభ, ఉగ్రసేన్ జయంతి ఉత్సవ సమితి సంయుక్తంగా ఈ సాయంత్రము ఏర్పాటుచేసిన స్వాగతశాలలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వప్లానింగ్ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త స్వాగతోపన్యాసం చేశారు. ఈ రెండు సంస్థల తరఫున 11వేలరూపాయలు భారతవైమానిక దళ సిబ్బంది సహాయనిధికి విరాళంగా సమర్పించబడ్డాయి.

యుద్ధరంగంలో సాయుధ దళాల సిబ్బంది వీరోచితంగా పోరాడటానికి దేశప్రజలందరూ వారికెనుక నిలబడి పూర్తి సహాయాన్ని చేయాలని ఇటీవలి పోరాటంలో విజయాలను సాధించిన ఘనతంతా వ్యూహాన్ని రచించి ఉత్తర్వులు జారీచేసే తమలోటి వారికి కాకయుద్ధరంగంలోవారికే దక్కాలని ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ అన్నారు

ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ హైదరాబాదు నగరానికి రావడానికి ముందు నిన్న కరైకుండా వైమానిక దళకేంద్రాన్ని సందర్శించారు. భారత-పాకిస్తాన్‌ల మధ్య సాయుధ సంఘర్షణ ప్రారంభమైన తర్వాత ఆయన ఆకేంద్రాన్ని దర్శించటం ఇదేమొదటి సారి. పోరాటకాలంలో ఆకేంద్రం స్వల్పకాలమే పనిచేసినా పాకిస్తానీ విమానాలు ఆస్థావరంపై దాడి జరిపినపుడు ఆకేంద్రానికి చెందిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ కూపర్, ఫ్లయింగ్ ఆఫీసర్ మాంగైస్ చెరోక పాకిస్తానీ శాబర్ విమానాన్ని కూల్చివేసి విశేష గౌరవ ప్రతిష్టలు సమకూర్చారని ఆయన అన్నారు.

రేపు బేగంపేటలో జరుగనున్న విమానచోదకులు, వాలిగేట్ల సంయుక్త విడ్కోలువిన్యాసాల సందర్భములో ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ సైనిక వందనాన్ని స్వీకరిస్తారు.

సెంట్రల్ రైల్వే నోటీస్

"టెలిఫోన్ నెంబర్ల మార్పు"

15-10-65 నుండి చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, సెంట్రల్ అండ్ వెస్టరన్ రైల్వేస్ మరియు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సెంట్రల్ రైల్వే యొక్క టెలిఫోన్ నెంబర్లు దిగువ ప్రకారం గలవు.

చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సెంట్రల్ అండ్ వెస్టరన్ రైల్వేలు విక్టోరియా టెర్మినస్, బొంబాయి — టెలిఫోన్ నెం. 261309 అండ్ 268041 ఎక్స్‌టెన్షన్ 73

పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, సెంట్రల్ రైల్వే విక్టోరియా టెర్మినస్ బొంబాయి — టెలిఫోన్ నెం: 261688

"ఉత్తరములు మరియు సంప్రదింపులు"

15-10-65 నుండి పబ్లిక్‌రిలేషన్స్ ఆఫీసులు: సెంట్రల్ అండ్ వెస్టరన్ రైల్వేలకు సంబంధించిన ఉత్తరములన్నియు దిగువ అడ్రసుకు పంపగలరని ప్రజలకు తెల్పనైనది.

ది చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
సెంట్రల్ అండ్ వెస్టరన్ రైల్వేస్
విక్టోరియా టెర్మినస్ బొంబాయి.

9వ సంయుక్త వారం

బి. ఆర్. ఫిల్మ్స్ మహోజ్వల చిత్రం:

* వక్త * (ఈస్ట్‌మన్ కలర్)

బసంత్ ఆషా అజంతా

హైద్రాబాద్ శాలిబండ, హై సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: ఉ॥ 2-00, 6-00, 9-45

మరియు లిబర్టీ-నాందేడ్ సింధ్-లాతూర్

కాంప్లిమెంటరీలు పూర్తిగా చెల్లనేరవు.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్

ప్రేక్షకులచే థియేటర్లు కిక్కిరిసిపోవుచున్న వి. కడుపుబ్బ నవ్వించే హాస్యంతోనిండిన వినోదాత్మకమైన గాథ.

ఆలయా ఫిల్మ్స్:

తీలునామా (తెలుగు)

కా॥ జగ్గయ్య, కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, గీతాంజలి, పద్మనాభం, బాలయ్య.

నిర్మాతలు: ఎం. కె. రెడ్డి, టి. వి. రెడ్డి — దర్శకత్వం: కె. హేమాంబరధరరావు — సంగీతం: అశ్వత్థామ

పాటలు: సి. నారాయణరెడ్డి దాశరథి, కోసరాజు.

అశోక్—హైద్రాబాద్ * అంజలి—సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు:

అశోక్: 12-30, 3-30, 6-30, 9-30 — అంజలి: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి - వరంగల్

—వాణి రిలీజ్